నవతెలంగాణ
1
హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
ఆదివారం 9 ఏప్రిల్ 2023

ఎస్ఎస్‌సీ పరీక్షలపై పోలీసుల నజర్

'నవతెలంగాణ' ఎఫెక్ట్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్ఎస్‌సీ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా వైఫల్యాలు బహిర్గతం అయిన నేపథ్యంలో సర్వత్ర విమర్శలు రావడంతో ఎట్టకేలకు వరంగల్ పోలీస్ కమీసనరేట్ అధికారులు, సిబ్బంది పరీక్షలపై దృష్టి సారించారు. 'ఎస్ఎస్‌సీ పరీక్షా పత్రాల లీకులో భద్రతా వైఫల్యం' నవతెలంగాణ పత్రికలో శనివారం ప్రత్యేక కథనం ప్రచురితమైన నేపథ్యంలో ఎట్టకేలకు పోలీసులు రంగ ప్రవేశం చేశారు. దాదాపు అన్నిమండలాల్లో పోలీసుఅధికారులు, సిబ్బంది ఎస్సెస్సీ పరీక్షా భద్రాతా చర్యలపై తనిఖీలు, సమీక్షలు నిర్వహించడం గమనార్హం. కమలాపూర్ మండల కేంద్రంలో హిందీ పరీక్షా పత్రం పరీక్షా కేంద్రం నుండి బయటకు రావడం తదనతంరం రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుశాఖ వైఫల్యం చర్చనీయాంశంగా మారడంతో ఎట్టకేలకు వరంగల్ పోలీస్ కమీషనరేట్ యంత్రాంగం భద్రతాచర్యలను సమీక్షించింది. ఇందులో భాగంగా శనివారం పరీక్షా కేంద్రాలలో తనిఖీలను చేపట్టింది.

ప్రధాని మోడీ రాకను వ్యతిరేకిస్తూ సీపీఎం నిరసనలు







నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణలో ప్రధాని మోడీ రాకను వ్యతిరేకిస్తూ శనివారం సీపీఎం హన్మకొండ సౌత్‌మండల కమిటీ ఆధ్వ ర్యంలో హన్మకొండ అదాలత్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీసభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నికి వివిధ సందర్భల్లో మోడీ చేసిన వాగ్దానాలు, రాష్ట్రవిభజన హామీలు, హక్కులు, రావాల్సిన వాటాలు ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తూ, నిర్లక్ష్యం చేస్తూ, వివక్షను ప్రదర్శిస్తూ తీవ్రఅన్యాయం చేస్తుందన్నారు. సింగరేణి లాంటి సంస్థలను పూర్తిగా ప్రయివేటీకరించడానికి పూనుకుంటున్నదని, తాజాగా సింగరేణిలో మరోసారి బొగ్గుగనుల వేలానికి కేంద్రంనిర్ణయం తీసుకున్నదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నింటినీ ఒక్కొక్కటిగా ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర పన్నుతున్నదన్నారు. బయ్యారం ఉక్కు, గిరిజన, హార్టికల్చర్ యూనివర్సిటీలు, ఎన్టీపీ సీ విద్యుత్‌కేంద్రం, ఖాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఊసేఎత్త డంలేదని ఆరోపించారు. యూపీఏ హయంలో మంజూరైన ఐటీఐఆర్‌ను రద్దుచేసిందని కృష్ణా నదీజలాల పంపిణీ పంచాయితీపై రివర్‌మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటుచేసి రెండు నదులను తనపరిధిలోకి లాక్కుందన్నారు. గిరిజన, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. మోడీకి రాష్ట్రంలో తిరగవద్దు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అలకుంట్ల యకయ్య, దూడపాకరాజేందర్, కంచర్ల కుమరస్వామి, రమేష్, రాజు, నరేష్, రాణి, సుకర్ణ, రమ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండచౌరస్తా : భారత రాజ్యాంగాన్ని నిర్మూలించాలని చూస్తున్న మోడీ గోబ్యాక్ అంటూ సీపీఎం నా యకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. దేశాన్ని, దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని, అంబానీ అదాని, కార్పొరేట్ శక్తులకు, తాకట్టు పెడుతున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ నుండి గోబ్యాక్ అని నిరసన కార్యక్రమాలు చేయాలని, సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం హనుమకొండ కేయూసీ క్రాస్ రోడ్డు వద్ద సీపీఎం హనుమకొండ వెస్ట్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు టీ.ఉప్పలయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వల్లెపు రాజు, వడ్డెర వత్తి సంఘం జిల్లా కార్యదర్శి కొమురెల్లి, ఎన్టీఆర్, సీఐటీయూ నాయకులు రాసమల్ల వెంకటేష్, రవీంద్రచారి, సరిత, హర్సియా, బిల్ కీస్, రాధిక, రమేష్, శ్రీకాంత్, ఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

మట్టెవాడ : దేశంలో నివసిస్తున్న సామాన్య ప్రజల మీద నిత్యవసర సరుకుల ధరలు పెంచిన మోడీ తెలంగాణకు ఏదో ఓరగబెడుతున్నాడని వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభోత్సవానికి రావడం సిగ్గుచేటని మోడీ తెలంగాణకు రావడాన్ని నిరసిస్తూ శనివారం సీపీఐఎం కరీమాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో కరీమాబాద్ ఎస్‌బీఐ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మోడీ గోబ్యాక్ అని అధిక ధరలను తగ్గించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆ పార్టీ కరీమాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చాక కార్మిక రంగాన్ని దెబ్బతీశారని కార్మికుల పొట్టలు కొట్టే చట్టాలను ఆర్డినెన్స్ రూపంలో తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చాలని చూస్తున్నారని అన్నారు. అధికారంలో రాకముందు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కార్మికులకు పని కల్పిస్తామని ఎన్నో బూటకపు మాటలు ఆమె ఇచ్చారని ఒకటి కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులైన అదాని అంబానీలకు అమ్మేస్తూ కార్మికుల పొట్టకొడుతున్నారని పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటే ఎలా పెంచుకుంటూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని దేశ భవిష్యత్తును పెట్టుబడిదారివ్యవస్థకు బలిచేస్తూ నేడు ఏదో సాధించానని తెలంగాణకు ఏముఖం పెట్టుకొని వచ్చాడని ప్రశ్నించారు. రైల్వే, విమానా, ఎల్ఐసి, బొగ్గు, రంగాలను ప్రైవేట్ వారికి కట్టబెడుతున్నాడని విమర్శించారు. నల్ల ధనం తీసుకొచ్చి ప్రతీఒక్కరి అకౌంట్లో రూ.15 లక్షలు జమ చేస్తానని 15 పైసలు కూడా వేయలేదని, ఏ ఒక్క హామీ నెరవేర్చని ప్రధాని మోడీ రాష్ట్రంలో అడుగుపెట్టే నైతికహక్కు లేదని అందుకోసమే నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున కార్మికవర్గం నిరసనకార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు వచ్చారన్నారు ఇకనైనా కార్మికుల ప్రజల బాధలు అర్థం చేసుకొని పెంచిన ధరలను తగ్గించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులతో ప్రజలతో కలిసి పెద్దఎత్తున నిరసనలు చేస్తామని రామస్వామి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గున్నాల షాజియా, ప్రభాకర్, దివ్యవాణి, మేకల సరిత, జుబేదా, సూరమ్మ ఎస్కే మహబూబ్ ఇస్మాయిల్‌యాకుబ్‌పాషా,రాఘవరెడ్డితదితరులు పాల్గొన్నారు.



తొలిరోజు ప్రశాంతంగా ఎస్ఐ రాత పరీక్షలు

పరీక్షా కేంద్రాలను సందర్శించిన వరంగల్ సీపీ రంగనాథ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పోలీస్ నియామాకాల్లో భాగంగా స్టయిఫండరీ క్యాడేట్ ట్రైనీ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ల తుదిరాత పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ట్రైనీఎస్ఐ పరీక్షలకు తొలిరోజు శనివారంఉదయం 10 గంటల నుండి 1గంట వరకు నిర్వహించిన మొదటి పేపర్ పరీక్షకు 14,387 మంది అభ్యర్థులకుగాను 13,756 మంది అభ్యర్థులు హాజరుకాగా 631 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన రెండవ పేపర్ పరీక్షకు 13704 మంది అభ్యర్థులు పరీక్షకు కాగా, 683మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. శనివారం 10 గంటలకు ప్రారంభమైన పరీక్షలకు ఖమ్మంతో పాటు ఇతర జిల్లాలకు చెందిన అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్షాకేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. పరీక్షా కేంద్రాలకు చేరుకున్న అభ్యర్థులను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీచేసిన అనంతరం అభ్యర్థులను పరీక్ష గదుల్లోకి అనుమతించారు. రాత పరీక్ష సందర్భంగా పరీక్షలు రాసేందుకు వరంగల్, హనుమకొండలకు వచ్చే అభ్యర్థులకుఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వుండటంతోపాటు పరీక్షాకేంద్రంవివరాలను తెలియజేసేందుకుగాను వరంగల్ పోలీస్‌కమిషనర్ సూచనల మేరకు ట్రై సిటీ పరిధిలోని రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్లు, ప్రధాన కూడళ్లల్లో స్థానిక పోలీసులు హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేశారు.

పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీపీ

వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో స్టయిఫండరీ క్యారేట్ ట్రైనీ పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ల తుదిరాత పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్. ట్రైనీ ఐపీఎస్ అంకిత్ కుమార్ కచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీపీ బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ, వరంగల్ ములుగురోడ్డులోని ఎల్‌బి కళాశాలలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లతో పాటు పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్లను అడిగి తెలుసుకున్నారు..



జీఓ నెం.58,59లపై అవగాహన సదస్సులు

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

మైసయ్య నగర్‌ను స్లమ్‌లెస్ కాలనీగా మారుస్తానని నాడు ఇచ్చిన మాట నేడు పూర్తికావడం సంతోషకరంగా ఉందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. జీవో నెం.58,59లపై మైసయ్య నగర్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు, జనరల్ బాడీ సమావేశనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మైసయ్యనగర్ గుడిసెవాసులకు అతిత్వరలో పట్టాలు అందించి హక్కుదారులగా చేర్చే బాధ్యత కూడా తనదేనన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 1998లో ఇక్కడ గుడిలు వేస్తే దాదాపుగా 18 సంవత్సరాలు గుడిసె వాసులను పట్టించుకున్న నాధుడే లేడనీ కానీ తాను మేయర్, ఎమ్మెల్యే అయ్యాక రోడ్లు, డ్రైనేజీ, మంచి నీటి సదుపాయం,ఇంటి నంబర్ కేటాయించి మైసయ్య నగర్ ను అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లిందని గుర్తు చేశారు. గతంలో పాఠశాల కమ్యూనిటీ హాల్ కావాలని కోరడం జరిగిందని అతి త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం మైసయ్య నగర్ కాలనీ ప్రజల ఇండ్లకు ఎలాంటి సమస్య రాదు రానివ్వనని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో 43సెంటర్లు జీవో 58,59పై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని అతిత్వరలో తూర్పు నియోజవర్గంలో సుమారు 7వేల మందికి పట్టాలు అందించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, 34, 37వ డివిజన్ల కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, భోగి సువర్ణ సురేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేటీపీపీలో 400 కేవీ సబ్‌స్టేషన్

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో నూతనంగా 400 కె.వి సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నారు. నూతన పద్ధతిలో మూడు ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నట్లు ఒక అధికారి తెలిపారు. కేటీపీపి లోపల 20 ఎకరాలస్థలంలో రూ.400 కోట్లతో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. కరెంటును పవర్ గ్రిడ్ ద్వారా ట్రాన్స్ కో ప్రజలకు అందిస్తుంది. తయారైన కరెంటును భూపాలపల్లి జిల్లాలో కొంతమేర వాడుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 400 కేవీ భారీ విద్యుత్ ఉపకేంద్రంతోపాటు 200 కెవి. 134 కేవీ పవర్ గ్రేట్‌లను తయారు చేస్తున్నారు. దీని ద్వారా 14 మెగావాట్ల విద్యుత్తు జిల్లాలోని 8 ఉప కేంద్రాలకు సరఫరా జరగనుంది. కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలోతయారైన విద్యుత్తును ఎంపిక చేసిన సబ్‌స్టేషన్‌లకు ఇవ్వనుండడంతో భూపాలపల్లి జిల్లాలో విద్యుత్తు నిరంతరం ఉండే అవకాశం ఉంది.

కళ్యాణలక్ష్మీ షాపింగ్ మాల్ పునఃప్రారంభం

ముఖ్యఅతిథిగా సినీ హీరోయిన్ హనీ రోజ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సినీ హీరోయిన్ హనీరోజ్ హన్మకొండ నగరంలో సందడి చేశారు. హన్మకొండలోని కళ్యాణలక్ష్మి షాపింగ్ మాల్ పునఃప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్‌కట్ చేసి జ్యోతిప్రజ్వలన చేశారు. షాపింగ్ మాల్ లోని చీరలను అలంకరించారు. హీరోయిన్‌ను చూడటానికి నగరంలోని యువత అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా అభిమానులతో ఆమె సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం హీరోయిన్ హనీరోజ్ మాట్లాడారు. మగువల అందాన్ని మరింత మెస్మరైజ్ చేయడానికి అద్భుతమైన వస్త్రాలు కళ్యాణలక్ష్మి షాపింగ్‌మాల్ ఉన్నాయని చెప్పారు. నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలో లభిస్తున్నాయని ఈ అవకాశాని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మనువాదాన్ని ప్రతిఘటిద్దాం

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-హన్మకొండ

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం మనువదాన్ని ప్రతిఘటించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శనివారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిబాపూలే. ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతుల సందర్భంగా ఏప్రిల్ మాసాన్ని మహానీయుల మాసంగా ప్రకటించి కేవీపీఎస్ జిల్లా వ్యాప్త బైకు యాత్ర చేపడుతుందని పేర్కొన్నారు. నేడు ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బీజేపీ ప్రభుత్వం మూడు వేల సంవత్సరాల నాటి మనుస్మృతిని రాజ్యాంగంగా ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తుంది. ప్రైవేట్ రంగ సంస్థలను బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్ముతూ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేట్ చేయడం వలన రిజర్వేషన్లు లేకుండా చేసి దళిత, గిరిజనులను మరింత అణగదొచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. 44కార్మిక చట్టాలను సవరించి నాలుగు క్లాజులుగా విభజించి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌చట్టాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యను మనువాదవిద్యా విధానాన్ని ప్రవేశపెడుతుందని గోరక్షణ దళాల ముసుకు ధరించి దళితులు. మైనార్టీలపై దాడులు చేస్తుంది. ప్రశ్నించే మేధావులు. జర్నలిస్టులు అయినా డబల్ కర్ ఫన్సారే, కల్బుర్గి, గౌరీ లంకేష్‌లాంటి 25 మందిని పాశవికంగా హత్య చేయించిందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆర్ఎస్ఎస్, బీజేపీ గుండాలు దళితులపై దాడులు చేస్తున్నా రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. హనుమకొండ జిల్లాలో కూడా కుల వివక్షత, అంటరానితనం, దళితులపై దాడులు జరుగుతున్నాయని నేటికీ దళితులకు ఇల్లు కిరాయి ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. 1998 అక్టోబర్ 2న ఏర్పడిన కేవీపీఎస్ పోరాటాల ద్వారా అనేక విజయాలు సాధించింది. మహనీయుల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దళిత వ్యతిరేక విధానాలను వివరిస్తూ దళితులను ఉత్సాహపరిచేందుకు సమూహ శక్తిగా సంఘటితపరిచేందుకు ఏప్రిల్ 10న ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రారంభమయ్యే ఈ బైక్ యాత్ర హన్మకొండ జిల్లాలోని 14 మండలాల గుండా కొనసాగి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముగుస్తుందన్నారు.

ఈ యాత్రకు వివిధ సంఘాలుమేధావులు. ప్రజలు మద్దతునివ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, కేవీపీఎస్ జిల్లానాయకులు కనకం కావ్యశ్రీ, దూడపాక రాజేందర్, ముదు సు నారాయణ, దేవరాజుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంపై 'ఉత్తర యుద్ధం' ప్రారంభించిన మంత్రి

వ్యవసాయానికి ఉపాధిహామీని అనుసంధానం చేయాలని డిమాండ్
రూ.5.61 కోట్లతో బీటీ, అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు





నవతెలంగాణ-దుగ్గొండి

ఉపాధిహామీ కూలీల పొట్టకొట్టకుండా వారికి ఉపాధిరేట్లు పెంచుతూ, ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కేంద్రప్రభుత్వంపై మండిపడ్డారు. శనివారం మండలంలోని మహమ్మదాపురం గ్రామంలో ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివద్ధి శాఖ మంత్రికి ఉత్తర యుద్ధం ద్వారా ఉత్తరాలు పంపే కార్యక్రమాన్ని మంత్రిఎర్రబెల్లి, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేవడుతుందన్నారు. రైతులకు 24గంటల ఉచితకరెంటు, రైతు బంధు, రైతు బీమా, సబ్సిడీ ఎరువులు విత్తనాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మోడీ సర్కారు రైతులపై అనేక ఆంక్షలు విధిస్తూ... కరెంటు మోటార్లకు మీటర్లు, ధాన్యం కొనుగోలు చేయడం లేదు ఎరువుల విత్తనాల రేట్లుపెంచుతూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణ ప్రాంతానికి సహాయం చేయడం పోగా, రావలసిన నిధులు పెండింగ్ లో పెట్టి, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అమ్మేస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థను దివాలా తీస్తున్న మోడీకి రైతులు త్వరలోనే బుద్ధి చెబుతారని అన్నారు.

అసెంబ్లీ తీర్మానాన్ని అమలు చేయాలి: ఎమ్మెల్యే పెద్ది

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయాన్ని ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేయాలని అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రం అమలు చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. దీనివల్ల రైతులకు, కూలీలకు గిట్టుబాటు ధర అవుతుందని అన్నారు. పంట స్థాయిని బట్టి ఎకరానికి టోకెన్లు, మాస్టర్ల 100 పని దినాలు ఉండే విధంగా చూడాలన్నారు. కనీస వేతన చట్ట ప్రకారం 8గంటల పనిచేసిన కూలికి రూ.480 ఇవ్వాలని ఉన్నప్పటికీ ఉపాధి హామీ కూలీలకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ జైపాల్ రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ తోకల నరసింహారెడ్డి, సీనియర్ నాయకుడు బీరం సంజీవరెడ్డి, స్థానిక ఎంపీటీసీ లావణ్య ఉపేందర్ పిఎసిఎస్ చైర్మన్ ఊరటి మహిపాల్, ఇతర ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బీటీ, అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

రూ.4.41 కోట్లతో మండలంలోని వెంకటాపురం నుండి మహ్మాదాపురం మీదుగా నర్సంపేట మండలం రాజేశ్వరరావు పల్లె గ్రామం వరకు నూతన బీటీ రోడ్డు పనులను, దానితోపాటు రూ.1 కోటి20 లక్షలతో మహమ్మదాపురం గ్రామంలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ పి. ప్రావీణ్య, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శంకుస్థాపనలు చేశారు.

బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి : మంత్రి ఎర్రబెల్లి



మోడీ ఈడి కేసులకు భయపడేది లేదు...
అవసరమైతే మరో ఉద్యమానికి సిద్ధం కావాలి...
ప్రధాని మోడీ ఇచ్చిన హామీ ఏమైంది...?
బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఏది ?
బండి సంజయ్ ఓ చిల్లర మనిషి

నవతెలంగాణ-భూపాలపల్లి

బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలని, మోడీ ఈడి కేసులకు భయపడేది లేదని, మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం సింగరేణి ప్రైవేటీకరణ కుట్రలపై బీఆర్ఎస్ పిలుపు మే రకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో చే పట్టిన మహాధర్నా కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షే మ, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ , ఎం పీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బంధుసాయిలు, సీపీఐ నాయకులు సతీష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ సింగరేణి కోసం రాష్ట్ర ప్రజలంతా కలిసి కొట్లాడాలన్నారు. అవసరమైతే మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదని అనడానికి బీజేపీకి, ప్రధాన మంత్రికి సిగ్గుందా? పార్లమెంట్‌లో అన్ని బిల్లుల కు సహకరించలేదా? అని ప్రశ్నించారు. రైతులకు, తెలంగా ణను అన్యాయం చేస్తున్నారు కాబట్టే, మేము మిమ్మల్ని విధా నపరంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రజలకు అన్యాయం చే స్తే చూస్తూ ఊరుకోమని సీఎం కెసిఆర్ చెప్పారని గుర్తు చేశా రు. రైతులను ముంచి అదానికి అంబానీకి దోచి పెడితే, నీకు సపోర్ట్ చేయాలా? ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటు పరం చేస్తున్నందుకు నీకు సపోర్ట్ చేయాలా? అని విమర్శించారు. అవినీతి అదానీలను పక్కనపెట్టుకొని అవినీతి గురించి మాట్లాడటడం సిగ్గుచేటన్నారు. మా సీఎం కెసిఆర్, కేటీఆర్, క వితలను ఏమైనా అంటే ఊరుకోమని హెచ్చరించారు. మొన్న మత విద్వేషాలు రెచ్చ గొట్టే ప్రయత్నం చేశారని,నిన్న పేపర్ లీకులు చేసి ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్ర పన్నారన్నారు. తెలంగాణలో సింగరేణి లాభాల బాటలో ప యనిస్తుండడం వల్ల సింగరేణిలో నష్టాలు చూపి బొగ్గు గను లు వేలం కుట్రలు నిజం కాదా కానీ ప్రశ్నించారు. నీకు భార్యా, పిల్లలు వుంటే కుటుంబాలు పడే బాధలు అర్థం అవుతాయని, నిన్ను కేంద్రం నుండి గద్దె దింపే వరకు వదిలే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు.

మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ ఇచ్చిన హామీ ఏమైందని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఏదన్నారు.బండి సంజయ్ ఓ చిల్లర మనిషి అని ఎద్దేవా చేశారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేసి తెలంగాణ రాష్ట్రన్ని చీకటిమయం చేసేందుకు కేంద్ర బిజెపి కంకణం కట్టుకుందన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం పైకి ఒకమాట చెప్తూ, దొంగ చాటున కుట్రలు చేస్తుందన్నారు.సింగరేణిని ప్రైవేటీకరించబోమంటూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన ప్రకటనలన్నీ కల్లబొల్లి మాటలేనని తేలిపోయిందన్నారు. 2022 నవంబర్ 12న రామగుండం పర్యటన సందర్భంగా ఆయనే స్వయంగా సింగరేణి బొగ్గుగనులను ప్రైవేటీకరించబోమని మాట ఇ చ్చారు. ఆ మాటను నిలుపుకోలేకపోయారన్నారు. కేసీఆర్ ను సహకరించడం లేదు అంటున్న మీరు తెలంగాణకు ఏం సహకరించారో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలోని రైతుల కు 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తున్న సీఎం కేసీఆర్ సంకల్పాన్నిఎలాగైనా దెబ్బతీయాలని బీజేపీ కుట్ర చేస్తుంద న్నారు. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న గుర్తింపు, గౌరవాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం ఓర్వలేకపోతుందన్నారు. విద్యుత్తు ఉత్పత్తిని దెబ్బతీసి లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్టులకు కరెంట్ లేకుం డా చేయాలని కేంద్రం చూస్తోందన్నారు. సింగరేణి ప్రైవేటీ కరణపై కేంద్రప్రభుత్వం వెనకి తగ్గకుంటే ప్రజా ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు.రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

ఈ సందర్భంగా సీపీఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఎండగట్టాలన్నారు. స్వయంగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. కాజీపేట రైల్వే కోచ్ బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏది అని ప్రశ్నించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తూర్పు పొడుస్తూ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్నారన్నారు. దేశంలో మతతత్వాన్ని పెంచి పోషిస్తూ కులాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీలు పసునూరిదయాకర్, మా లోత్ కవిత, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఆరూరి రమేష్, బానోత్ శంకర్‌నాయక్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, నన్నపునేని నరేందర్, జడ్పీ చైర్‌పర్సన్‌లు జక్కు శ్రీహర్షిని, పుట్ట మధు కర్, కుమారి అంగోత్ బిందు, జక్కు , పాగాల సంపత్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, రూరల్ అధ్యక్షుడు పిన్ని రెడ్డి రాజిరెడ్డి, లతోపాటు సింగరేణి స్టీరింగ్ కమిటీ ఇన్చార్జిలు, గ్రంధాలయ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు సర్పంచులు స్థానిక కౌన్సిలర్లు సింగరేణి కార్మికులు, సిపిఐ , సీపీఎం అనుబంధ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయ కులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ, వరంగల్
ఆదివారం 9 ఏప్రిల్ 2023



మంద కృష్ణమాదిగ హౌస్ అరెస్ట్ బీజేపీ పిరికిపంద చర్య

నవతెలంగాణ-ఆత్మకూర్

కేంద్రంలోని బిజేపీ పభుత్వానికి దమ్ములేకనే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగను హౌస్అరెస్ట్ చేశారని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముకేష్ మాదిగ ఎద్దేవా చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 100రోజుల్లో ఎస్సీవర్గీకరణ చేస్తామని హామీఇచ్చి 9ఏళ్లు గడిచినా బీజేపీ ప్రభుత్వం మాదిగలపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మాదిగ,మాదిగ ఉపకులలను మోసం చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాన్య శ్రీ మంద కష్ణ మాదిగ 28 ఏళ్లు అలుపెరుగని పోరాటం చేస్తూ జాతికోసం ఎన్నోత్యాగాలు చేశారన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ నేతలను గ్రామాల్లో తిరగకుండా ప్రతీకార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.





సంగెంలో మొదలైన భూపోరాటాలు

నవతెలంగాణ-సంగెం

ప్రభుత్వ భూములను గుర్తించి, పేద ప్రజల ఇంటిస్థలాల కోసం భూ పోరాటాలు చేసే సంస్కృతి మండలంలో శనివారం ఆరంభమైంది. ప్రభుత్వాలు మారిన పేద ప్రజలకు ఇంటి స్థలాలు లేక, నిలువ నీడలేక ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే క్రమంలో ప్రభుత్వ భూములను గుర్తించడం ప్రారంభమైంది. తీగరాజుపల్లి గ్రామ శివారులోనీ సర్వే నంబర్ 48 లో ఉన్న ప్రభుత్వ భూమిలో పేద ప్రజలు యంసిపిఐ(యు)ఆధ్వర్యంలో ఇంటిస్థలాల కోసం జెండాలు పాతారు.ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి మంద రవి మాట్లాడుతూ సర్వే నంబరు 48లో 1.32 ఎకరాలు ప్రభుత్వ భూమిని గుర్తించామని పేద ప్రజలకు భూ పంపిణీ కోసం ప్రభుత్వంపై ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యండి ఇస్మాయిల్, జిల్లా నాయకుడు గోనె రాంచందర్ పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దౌలత్‌నగర్‌లో రూర్బన్ పథకం కింద నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణ పనులను శనివారం జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు తుదిదశలో ఉన్నాయని, నాణ్యత విషయంలో రాజీపడకుండా నిర్మిస్తున్నారని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ నిర్మాణ పనులు పూర్తి కాగానే స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.తద్వారా పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కాంట్రాక్టర్ దొనికె కొమురయ్య, స్థానికులు తదితరులు ఉన్నారు.

నేడు పర్వతగిరిలో ఉచిత మెగా వైద్యశిబిరం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో శనివారం డాక్టర్ రాజగోపాల్ ఆకారపు (మాధవ హాస్పిటల్) వరంగల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు బస్టాండ్ ఆవరణలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

10న ఉచిత హోమియో వైద్య శిబిరం

నవతెలంగాణ-హన్మకొండ



హెూమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ జయంతి పురస్కరించుకొని 'ఓరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఈనెల 10న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు బీమగాని లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం హన్మకొండ ప్రెస్‌క్లబ్ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హన్మకొండలో హంటర్ రోడ్ దీప్యభవన్‌లో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో జీర్ణకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు, కీళ్ళనొప్పులు, మహిళల వ్యాధులు, సైనసైటీస్, మెడనొప్పి, వెన్నునొప్పి తదితర వ్యాధులకు హెూమియో మందులు అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఓరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కే.సుధాకర్‌రావు, ప్రధానకార్యదర్శి డాక్టర్ నామసాని రాంబాబు, ఉపాధ్యక్షులు డాక్టర్ కె.రేవతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, జాయింట్ సెకెట్రరీ డాక్టర్ వీవీ రెడ్డి, కోశాధికారి భాసాని శ్రీకాంత్, ఈసీ మెంబర్స్ డాక్టర్ బీ.పవన్ కుమార్, డాక్టర్ బీ.మంజుల, డాక్టర్ టి.గీతాలక్ష్మి, డాక్టర్ ఆర్.కీర్తి, డాక్టర్ ఎస్.సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాణిక్ రావు ఠాక్రే, రేవంత్ రెడ్డిలను కలిసిన కాంగ్రెస్ నాయకురాల్లు

నవతెలంగాణ-పర్వతగిరి



హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో శనివారం రాష్ట్ర ఇంచార్జీ మాణిక్ రావు ఠాక్రే, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డిలను టీపీసీసీ ఎస్సీసెల్ స్టేట్ చైర్మన్ కూరాకుల భారతి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం సీనియర్ నాయకురాలు తొర్రి పద్మలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గుండెపోటుతో కో-ఆప్షన్ సభ్యుడి మృతి

నవతెలంగాణ-ఖానాపురం



మండల కేంద్రంలోని అయోధ్యనగర్ గ్రామ పంచాయతీకి చెందిన కో-ఆప్షన్ నెంబర్ గుగులోతు భద్రు (49) శనివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న మండల మాజీఎంపీపీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. నివాలులర్పించినవారిలో అయోధ్యనగర్ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న, ప్రధాన కార్యదర్శి పెండ్లి రాజు, మండల ఉపాధ్యక్షులు గుగులోతు జగన్, కోశాధికారి కడుదురి రా జు, ఉపాధ్యక్షులు తేజవతు రాజు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు బాల్య మురళి, వార్డు సభ్యులు శైలజ, ఈర్య, కర్రె మల్లయ్య తదితరులు ఉన్నారు.

పద్మశాలీ మహిళా మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-దామెర

పద్మశాలీ మహిళా మండలకమిటీ అధ్యక్షురాలిగా గుడ్ల పద్మ (సింగరా జుపల్లి), ప్రధాన కార్యదర్శిగా గుండా రజిత (దామెర), కోశాధికారిగా దుబాసి మాలత (ఒగ్లాపూర్), కార్యదర్శిగా గడ్డం వాణి (ఊరుగొండ), ఉపాధ్యక్షురాలుగా దుబాసి ఆమని (దమన్నపేట)లతోపాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు. కొలిపాక రాణిని జిల్లా మహిళా కమిటీలోకి తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొలిపాక రవీందర్, దుబాసి అనిల్, రాధాకృష్ణ, కుమారస్వామి, రమేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని పంతులుపల్లె గ్రామానికి చెందిన గుండెబోయిన సురేందర్ కొన్ని రోజులుగా తీవ్రఅనారోగ్యానికి గురికాగా నాగరాజుపల్లి సర్పంచ్ కోనే శ్రీదేవి ద్వారా సామాజిక వేత్త వక్కల వెంకటేష్ విషయం తెలుసుకొని సహృదయంతో సురేందర్‌కు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. గ్రామపెద్దలు, సురేందర్ కుటుంబసభ్యులు వెంకటేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి, వార్డు సభ్యులు లావణ్యవెంకటేష్, కిషోర్, దామోదర్,నూకగోవర్ధన్, రవీందర్, రాజేందర్, యూత్ సభ్యులు సాయి, నరేష్, రాజు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

జోగంపల్లిలో వ్యవసాయ మోటార్ల చోరీ

నవతెలంగాణ-శాయంపేట

వ్యవసాయ పంటలకు నీరు అందించడానికి వాడుతున్న నాలుగు 3 హెచ్ పి విద్యుత్ మోటార్లను గుర్తుతెలియని దొంగలు రాత్రి వేళల్లో ఎత్తుకెళ్లారని రైతులు కౌటం మల్లయ్య, స్వర్గం మొగిలి, చేక్క రఘుపతి తెలిపారు. శనివారం మండలంలోని జోగంపల్లి గ్రామంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలోని చలివాగు ప్రాజెక్టు తూము వెనక, కొప్పుల గ్రామానికి వెళ్లే రోడ్డులో తమ వ్యవసాయ భూములలో పండిస్తున్న పంటలకు నీరందించడానికి త్రీహెచ్‌పి మోటార్లను కాల్వకు పెట్టి సాగునీరు పారకం చేస్తున్నట్లు తెలిపారు. గురువారం రాత్రి గుర్తుతెలియని దొంగలు మల్లయ్యకు చెందిన 2 మోటర్లు, మొగిలి, రఘుపతిలకు చెందిన ఒక్కొక్క మోటర్ దొంగిలించి ఎత్తుకు వెళ్ళినట్లు తెలిపారు. ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు. కాగా ఇదే ఏడాది ఫిబ్రవరి 19న ఈరబోయిన సదానందం, చేక్క రఘుపతి, గోరంటల వైకుంఠములకు చెందిన 3 హెచ్ పి విద్యుత్ మోటార్లు గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.

ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి సీసీ పుటేజీల ఆధారంగా మోటర్లు ఎత్తుకు వెళ్తున్న దొంగలను పట్టుకుని తమకు మోటర్లు అప్పగించాలని, దొంగల బెడద నుండి కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు.



'ఉపాధిహామీ'ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు



నవతెలంగాణ-ఖానాపురం

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని బుధరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధిహామీపథకంలో పనిచేస్తున్న కూలీ లందరూ కేంద్ర ప్రభుత్వ కార్మికవ్యతిరేక విధానాలకు నిరసనగా ఏర్పాటుచేసిన పోస్ట్‌కార్డు ఉద్యమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోఉండి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతుందని అన్నారు. కేంద్ర నిధుల్లో రూ.30 వేలకోట్లు ఉపాధి హామీ కి కోత విధించడం వల్ల కూలీలకు పనిదినాలు తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలీ కనీసం రూ.257లు ఇవ్వాలని చట్టంలో పేర్కొన్న ప్పటికీ ప్రస్తుత ఉపాధి కూలీలకు కనీసం రూ.100లు కూడా అందని దుస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధిహామీ పనులు జరుగు ప్రదేశాల్లో కూలీలకు మౌలికవసతులు ఏర్పాటు చేయాలని వారు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేక, వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉపాధి కూలీలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభించడంతో అడవిప్రాంతాల్లో అంతర్జాలం లోపించడం వలన ఆన్లైన్ ప్రక్రియ నిరుపయోగంగా మారిందన్నారు. ఉపాధిహామీ పథకంలో జరిగే పనులను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం షరతులు విధించడం వలన ఉపాధి కూలీలు పనుల హాజరుకు నిరాసక్తత చూపుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేయాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని, ఎటువంటి షరతులులేకుండా ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న ప్రతీకూలికి చట్ట ప్రకారం కనీస రోజువారి కూలీని అందించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసా ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ సుదగాని రమమురళీ, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, రైతు బంధుకమిటీ మండల కోఆర్డినేటర్ కుంచారపు వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు షేక్ మౌలానా,గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ యాకుబ్ పాషా, ప్రధాన కార్యదర్శి సోమారపు రాజశేఖర్, ఎస్ఎంసి చైర్మన్ సింగ్ సుధాకర్, వార్డు మెంబర్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పసునూరి నరసయ్య, ఎర్రబెల్లి మల్లయ్య ,పగడాల రామ్ నర్సింహారెడ్డి, కోడి సోమలింగం, అల్లావుద్దీన్, గ్రామ ప్రజలు,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

కామ్రేడ్ బేబక్క సంతాపసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మట్టెవాడ



ప్రతిఘటనా పోరాట ముద్దుబిడ్డ ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ బేబక్క సంతాప సభను జయప్రదం చేయలనీ కోరుతూ శనివారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం-వరంగల్ జిల్లాల ఏరియా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ నాయకులు మాట్లాడుతూ ఈనెల 10న నర్సంపేట లోని వాసవి కళ్యాణ మండపం లో సంతాప సభ ఉంటుందని ఈ సభలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్ ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి సంధ్యతోపాటు వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రసంగిస్తారని ఈ సంతాప సభను విజయవంతం చేయాలని వారు కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్, కమిటీ కార్యదర్శి ఆరెల్లి కష్ణ, నాయకులు బండికోటేశ్వరరావు, రాచర్ల బాలరాజు, ప్రజా సంఘాల నాయకులు గంధ్రాతిహరిబాబు, ఇనుముల కృష్ణ, ఎండి.అక్బర్, బండి రవి కుమారస్వామి, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-దామెర



దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బీజేపీ పరకాల ఇంచార్జీ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన స్వగ్రామం లాదెళ్లలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ తలసీమియా బాధితులను కాపాడేందుకు రక్తదాన శిబిరం జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు పేదలకు పార్టీ అభిమానులకు సేవ చేసే కార్యక్రమాలలో ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కాశగాని రాజ్ కుమార్, సుమంత్ ,సాయి కుమార్, భరత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేందర్‌కు సన్మానం

నవతెలంగాణ-ఖానాపురం



మండల కేంద్రంలోని బుధరావుపేట మోడల్‌స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాజేందర్ ఉస్మానియ విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ విభాగంనుండి డాక్టరేట్ అందుకున్న సందర్భంగా పాఠశాల యాజమాన్యం శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ తాను నిరుపేద కుటుంబంలో జన్మించి అనేక కష్టాలు ఎదుర్కొని విద్యను కొనసాగించానని, అనంతరం 2013లో మోడల్ స్కూల్లో ఉద్యోగాన్ని సంపాదించానని తెలిపారు. చదువు మీద ఉన్న ఇష్టంతో, పరిశోధన మీద ఉన్న మక్కువతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పట్టణ పేదల పునరావాసం, జిహెచ్ఎంసి పై కేస్ స్టడీ అనే అంశంపై బి.అమరేందర్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన చేసి 2023లో డాక్టరేట్ సాధించానని తెలిపారు. తనను సన్మానించినందుకు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, నల్ల తీగల శ్యామ్, మౌలాల్, రాజ్ కుమార్, ప్రవీణ్, సునీత, హారిక, నవనీత, లావణ్య, కవిత, రవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను వెంటనే నియమించాలి

బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను వెంటనే నియమించాలని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కు హరిశంకర్ ఉత్తరం రాసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా ఉన్న ప్రావీణ్య వరంగల్ జిల్లా కలెక్టర్ గా పదోన్నతి పొందడంతో ఇప్పటివరకు నూతన కమిషనర్ ను నియమించక పోవడం వలన అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు కుంటుపడుతున్నాయని, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరికొన్ని నెలల్లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున కమిషనర్ ను వెంటనే నియమించి, మిగులు బడ్జెట్ తో నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. 10 లక్షల జనాభా కలిగిన వరంగల్ నగరంలో ఇప్పటివరకు కమిషనర్ ను నియమించకపోవడం దురదష్టకరమన్నారు.

ఇప్పటికైనా నగరప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నూతన కమిషనర్ ను వెంటనే నియమించాలని కేటీఆర్ ను కోరారు.

తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ

సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్ర పునర్విభజన హామీలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు తీవ్ర అ న్యాయం చేసిందని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర విభజన హామీలైన కాజీపేటలో రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయకపోగా బొగ్గు గనులను ప్రైవేటీకరణకు పూనుకోవడం ఈ ప్రాంతంలో ఉన్నత చదువులు చదివి యువతను నిర్లక్ష్యం చేస్తున్న విషయమై నిరసన తెలపాలని పిలుపునివ్వగా శనివారం హనుమకొండ కాళోజీ సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు అన్యాయం చేశారని, విభజన హామీలకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించకుండా హామీలను తుంగలో తొక్కారని అన్నారు. రాష్ట్రానికి నిధులు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈప్రాంత ప్రజల మీద సవతి తల్లి ప్రేమ చూస్తున్నారని, దీనిపై బీజేపీ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.

రానున్న రోజుల్లో గతంలో ప్రజలను పట్టించుకోని ప్రభుత్వాల వలనే గుణపాఠం తప్పదని, హామీలను అమలు చేసేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజలను చైతన్యంచేస్తూ ప్రజాఉద్యమాలను నిర్మిస్తుందన్నారు. తెలంగాణలో హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ మహానగరం రెండో శ్రేణిగా కొనసాగుతా ఉందని, ఈ నగరంలో భారీ పరిశ్రమ లేక ఉద్యోగ అవకాశాలు లేక ప్రజలు ఉన్నత చదువులు పూర్తయినా యువత ఇతర దేశాలకు, ప్రాంతాలకు వలస పోతున్నారని, కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీ సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు బావులను నడిపిస్తే లక్షలాది మందికి ఉపాధి కలుగుతుందని,మరొకపక్క రవాణా, వ్యాపారాల ద్వారా ప్రజలు జీవనోపాధికి అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య మాట్లాడుతూ సీపీఐ ఆధ్వర్యంలో అనేక దశాబ్దాలుగా ఖనిజవనరులున్న ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబడి ఉందని, అనేక ఉద్యమాలు చేసింది రాష్ట్ర పునర్విభజన చట్టంలో హామీలు పొందుపరిచిన అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం తన మొండి వైఖరి ప్రదర్శిస్తూ కేవలం మతం, ఉన్మాదం పేరుతో ప్రజల మధ్య వైశమ్యాలను నెలకొల్పి ఓట్లను దండుకోవడం తప్ప ప్రజాసంక్షేమం మరిచిన ప్రధాని నరేంద్ర మోడీ ఏముఖం పెట్టి తెలంగాణలో అడుగు పెడుతున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గో బ్యాక్... గో బ్యాక్ అంటూ నిరసన కార్యక్రమంలో నినదించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గసభ్యులు ఉట్కూరు రాములు, కర్రె లక్ష్మణ్, మునగాల బిక్షపతి, కామెరవెంకటరమణ, కోరపల్లి జ్యోతి,రాజేందర్, పూర్ణచందర్,ప్రశాంత్‌యాదవ్, కుమార్‌లు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని రైతు వేదికలో లేబర్‌కార్డు కలిగిన కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం, సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం శనివారం రెండో రోజు కార్మికులు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. స్థానిక సర్పంచ్ కందగట్ల రవి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సిబ్బంది మైకుల ద్వారా ఉచిత వైద్య శిబిరంపై ప్రచారం చేయడంతో, కార్మికులు వైద్య శిబిరానికి చేరుకొని ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించుకున్నారు. ప్రతి ఒక్కరికి రక్త పరీక్ష, మూత్ర పరీక్ష, కంటి పరీక్ష, ఈసీజీ, వినికిడి పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో 1500 మంది లేబర్ కార్డు కలిగిన కార్మికులు ఉన్నారని, అందరికీ వైద్య సేవలు అందించాలని సంకల్పంతో వైద్య శిబిరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రిపోర్టులు వచ్చాక ప్రముఖ వైద్యులతో సమస్య ఉన్నవారిని గుర్తించి వైద్యులచే మాట్లాడించి, వారికి చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి హెల్త్ కేర్ వైద్య సిబ్బంది రాధిక, రవితేజ, సందీప్, కార్మికులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనారోగ్యంతో ఆసుపత్రులలో చికిత్స పొందిన వారికి అండగా ఉంటూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వారికి చేయూతను అంది స్తున్నదని వరికోల్ గ్రామ సర్పంచ్ సాధు నిర్మల సమ్మిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వరికోలు గ్రామంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన పోచంపల్లి దేవేంద్రకు రూ.1.52 లక్షల చెక్కును గ్రామ సర్పంచ్ సాధు నిర్మల సమ్మిరెడ్డి, మండల వైస్ ఎంపీపీ చంద కుమారస్వామి లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు బయలుదేరిన నాయకులు

నవతెలంగాణ-కాజీపేట

సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్ నందు జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు హనుమకొండ మాజీ శాసనసభ్యులు మార్తనేని ధర్మారావు ఆధ్వర్యంలో బయలుదేరిన నాయకుల బస్సులను వాహనాలను కాజీపేట చౌరస్తా లో ధర్మారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, మాజీకార్పొరేటర్లు నార్లగిరిరామలింగం, మిద్దెల బాబు,రావుల సుదర్శన్, గాదె రాంబాబు,మల్లాడి తిరుపతి రెడ్డి, జలగం రంజిత్, బన్న ప్రభాకర్, ఉడుతల బాబు, మారేపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, పొనగోటి వెంకట్ రావు, దేవేందర్ రెడ్డి, చిలుక విజయ్‌రామ్, బండి సాంబయ్య, రాపాక వేణు, రామిండ్ల బాబురావు, గడ్డం మహేందర్, ముత్తోజు సురేష్, తక్కళ్ళపల్లి నిఖిల్ రావు, కొత్తపల్లి రాజేష్, మధాసు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతికి కృషి

నవతెలంగాణ-కాజీపేట



విద్యార్థులు దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారి అభ్యున్నతికి కృషి చేయడం లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం అన్నారు. కాజీపేట సోమిడిలోని తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ స్కూల్‌లో ప్రీప్రైమరీ, ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాళ్ల మల్లేశం హాజరై విద్యార్థి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మంచి సృజనాత్మకతతో కూడిన విద్యతోపాటు మానసిక శారీరక దృఢత్వానికి అవసరమైన శిక్షన ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ సాయి ఒలంపియాడ్ పరీక్షలలో ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రతిభావంతుడుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తాళ్ల వంశీ, చైతన్య, శ్రవణ్ కుమార్, అఫ్జలున్నీసా, మహేందర్ రెడ్డి, భాగ్య లక్ష్మి, సతీష్, రాకేష్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


పీఎం బహిరంగ సభకు తరలిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-శాయంపేట

హైదరాబాదులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొననున్న భారీ బహిరంగ సభకు శనివారం బిజెపి మండల శ్రేణులు వాహనాలలో భారీగా తరలి వెళ్లారు. భూపాలపల్లి నియోజకవర్గం నుండి వచ్చే వాహనాలను తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షులు కన్నం యుగేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శులు నరహరిశెట్టి రామకష్ణ, విజయ్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్ర రాకేష్ రెడ్డి, కార్యదర్శి వైనాల వీరస్వామి, నాయకులు మల్లారెడ్డి, సురేష్, సుమన్, భాస్కర్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వైఎస్‌ఆర్‌టీపీ రిలే దీక్షలు

నవతెలంగాణ-హనుమకొండ



నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏకశిలా పార్కులో వైయస్సార్ తెలంగాణ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మారంరెడ్డి కౌటిల్‌రెడ్డి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కౌటిల్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని కౌటిల్ రెడ్డి మండిపడ్డారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఈ సందర్భంగా కౌటిల్ రెడ్డి డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కౌటిల్ రెడ్డి కోరారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో రెండు సార్లు అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు మాయమాటలు చెబుతూ మోసం చేస్తున్నారని కౌటిల్ రెడ్డి విమర్శించారు. ఈకార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు మహేష్,నియోజికవర్గ నాయకులు రఘు, మసూద్, రత్నం, విజయ్, సూరిబాబు, రాజు, శోభమ్మ, సునీత, రమాదేవి, కోమల, మౌనిక, రాణి, యువజన విభాగం నాయకులు వినయ్, నిఖిల్, డేవిడ్, నాగరాజు, దీపక్, నరేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

పదవికి పేరు పరిశీలిచాలని ఎర్రబెల్లికి వినతి

నవతెలంగాణ-శాయంపేట



వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నామినేటెడ్ పదవి తన కే ఇవ్వాలని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ శనివారం భూపాలపల్లి జయశంకర్‌జిల్లా కేంద్రంలో మహాధర్నా కార్యక్రమం లో పాల్గొన్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి విద్యార్థి విభాగంలో క్రియాశీలక కార్యకర్తగా పని చేశానని, ఎల్బీ కళాశాల నుండి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేసి ఉద్యమంలో అరెస్టుల పాలై, తనపై కేసులు కూడా నమోదయి ఉన్నాయని తెలిపారు. ఖాళీగా ఉన్న వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి అప్పగిస్తే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి సహకారంతో పార్టీ కోసం, గ్రంథాలయ సంస్థ అభివద్ధి కోసం నిరంతరం కషి చేస్తానని శివ తెలిపారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఏసీపీ

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం నర్సంపేట ఏసిపి సంపత్ రావు, దుగ్గొండి సీఐ సూర్య ప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. పదవ తరగతి గణితశాస్త్రం పరీక్ష శనివారం నిర్వహించగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల, రుద్రగూడెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి బందోబస్తును అమర్చి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సురేష్‌నాయక్, పోలీస్ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి రూ.50వేల విరాళం

నవతెలంగాణ-గీసుగొండ(ఆత్మకూర్)



గీసుకొండ మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన కొమ్ము శ్రీకాంత్ మండలంలోని రాంపురం లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి శుక్రవారం శ్రీకాంత్ తల్లిదండ్రులైన కొమ్ము వెంకటలక్ష్మి-సూరయ్య జ్ఞాపకార్థం రూ.50 వేలు ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరున సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు.

కాటాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్‌లో ఈ ఏప్రిల్ నెల 12నుంచి 17వరకు ఐదు రోజులు తాడ్వాయి, మంగపేట రెండు మండలాల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు కాటాపూర్ యూత్ అధ్యక్షుడు దిడ్డి రంజిత్ శనివారం విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా కాటాపూర్ యూత్ అధ్యక్షుడు దిడ్డి రంజిత్ మాట్లాడుతూ క్రీడలు స్నేహ బంధానికి, మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయని ఆయన అన్నారు. రెండు మండలాల్లోని ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తుది నిర్ణయం అంపైర్ ది ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 8555947655, 8332061497 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రమణక్కపేటకు చెందిన తోకల రవీందర్‌కు 13 వేల 5 వందల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కు శనివారం అందజేసినట్లు సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ తెలిపారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారునికి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇందారపు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి కొంకతి సాంబశివరావు, మాజీ సర్పంచ్ మంచర్ల వెంకటేశ్వర్లు, సీనియర్‌నాయకులు బట్ట చంద్రరావు, గుమ్మల మల్లికార్జున్, బొనుగు సుబ్బారావు, గుమ్మల తిరుమలరావ్, మాటూరు ఎల్లయ్య, బెగా గణపతిలు పాల్గొన్నారు.



సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీలో చేరిక

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన కొలిపాక రవి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిగాఉంటూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ సిద్ధాంత రాజకీయాలకు ఆకర్షితుడై తన మాతృ సంస్థ అయిన సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథాలో శనివారం చేరారు. మండల కేంద్రంలోని సీపీఐ (ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ఎర్ర కండవాకప్పి కొలిపాక రవిని పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపెల్లి రవి మాట్లాడుతూ సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాజకీయ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన రవి మా పార్టీలో చేరడం ఓ మంచి పరిణామమన్నారు. రవి గతంలో మాతృ సంస్థ అయిన ప్రజాపంథా పార్టీలో పనిచేశాడని అన్నారు. రాబోయే రోజుల్లో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నిర్వహించే ప్రజాపోరాటాల్లో రవి క్రియాశీలక పాత్రను పోషించాలని, ప్రజా ఉత్సవాల్లో ముందుండాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాజకీయాలను అనువదించి పార్టీ ఉద్యమాలలో ముఖ్య భూమిక పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం, సంయుక్త మండల కమిటీ సభ్యులు పూజల లచ్చయ్య, కష్టాల శ్రీను, బయ్యారం టౌన్ నాయకులు భక్తుల ధనంజయ, ముత్యాల భద్రయ్య, ఎస్కే జానీ, జల్లి వెంకన్న, గుట్టయ్య, అప్పయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

విభజన చట్టంలో ఉన్న హామీలను నెరవేర్చాలి

సీపీఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐఎం ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న హామీలను వెంటనే నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ హైదరాబాద్ రాకను నిరసిస్తూ స్థానిక పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ చేస్తూ మోడీ గో బ్యాక్ మాట తప్పిన మోడీ గో బ్యాక్ నినాదాలతో మదర్ తెరిసా సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ మోడీ పాలన వచ్చి 9 సంవత్సరాల కాలంలో నాటి బ్రిటిష్ నియంతృత్వ పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. భారత్‌లో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర విభజన చట్టంలో హామీలు బయ్యారం కేంద్రంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా 50,000 మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. తెలంగాణ బొగ్గుగనుల ప్రైవేటీకరణను ఆపాలని, గిరిజన యూనివర్సిటీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మానుకోట కేంద్రంగా వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం జాతీయ ఆస్తులను అంబానీ, ఆదానీలకు ధారాదత్తం చేస్తున్నాడు అని విమర్శించారు. అదానికి భారతదేశంలోనే కాక కాక ఆస్ట్రేలియా దేశంలో బొగ్గు గనులు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించాడని విమర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనివెడల వచ్చే ఎన్నికల్లో బిజెపికి మోడీకి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల రాజు, చీపిరి యాకయ్య, పాల బిందెల మల్లయ్య, పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, యమగాని వెంకన్న, బానోతు వెంకన్న, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విభజన హామీలను ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం దుర్మార్గమని సీపీఐఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలం పసరలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ పర్యటన కోసం వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాకను నిరసిస్తూ సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా తుమ్మల వెంకట్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ విభజన హామీలు ఇచ్చి 9 సంవత్సరాలు పూర్తయిన ఈ రోజుకు ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. ప్రధానంగా ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇస్తానని ప్రకటించి నేటికీ అమలు చేయని ప్రధాని తెలంగాణకు ఇంకేం చేస్తాడని పేర్కొన్నారు. ఇప్పటికే తెలంగాణ నల్ల బంగారం బొగ్గు గనులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పాలని అంతేకాకుండా పేద ప్రజలు వాడుతున్న గ్యాస్, పెట్రోల్ ధరలో విపరీతంగా పెంచి దేశంలో సామాన్యుడు నిత్యవసర వస్తువులు కొనుక్కోలేక ఇబ్బంది పడుతున్నారని, పబ్లిక్ రంగ ఆస్తులని ఇప్పటికే కారు చౌకగా ఆదాని అంబానీలకు





అమ్ముతున్నారని రాష్ట్రాలు హక్కులను హరిస్తున్నాడని పేర్కొన్నారు. ఇలాంటి మోడీ రాకను సీపీఎం వ్యతిరేకిస్తుందని తెలంగాణ ప్రజలకు వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు, గొంది రాజేష్ సీపీఎం సీనియర్ నాయకులు అంబాల పోషాలు, సప్పిడి యాదిరెడ్డి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, సామ చంద్రారెడ్డి రాజు, సత్యనారాయణ, పెద్దోడు, సంజీవ, శ్రావణ్, రాజేశ్వరి, జ్యోతి, కవిత ఆంజనేయులు పాల్గొన్నారు.

42 మంది ఐకేపీ వివోఏలు సీఐటీయూలో చేరిక



నవతెలంగాణ-బయ్యారం

గతఎన్నోయేళ్లుగా ఐకెపి వివోఏల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తున్న, కార్మికుల పక్షాన నిలబడి ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని ఉద్యమ స్ఫూర్తితో నిరంతరం కార్మిక పక్షాన నిలబడుతున్న సీఐటీయూ సంఘం అలుపెరగని ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకుని ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్న తరుణంలో మండల ఐకెపి విఓఏలు సీఐటీయూలో చేరడం హర్షనీయమని, వారిని స్వాగతిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా వ్యవస్థలో పునాది రాళ్లుగా పనిచేస్తున్న ఐకేపీ వివోల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిన్న చూపు తగదని విమర్శించారు. వివోఏలను సెర్ప్ ఉద్యోగులగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల 17 నుండి నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. మండల వివోఏల స్ఫూర్తితో జిల్లాలోని విఓఏలంతా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సీఐటీయూలో చేరిన వారిలో ఆకుల వసంత, గొగ్గెల కృష్ణకుమారి, జంపాల శ్రీనివాస్, భానోత్ లలిత, గుండగాని సతీష్, నెమలికండ్ల సరస్వతి, కొండ మహేశ్వరి, బాణోత్ సుజాత, ఆజ్మీర కిషన్, కటకం పార్వతి, ఎస్.కే ఆరిఫా, ఎల్లంకి భారతి, జలగం ఉపేంద్ర, పుల్లూరి వెంకటలక్ష్మితో పాటు మొత్తం 42 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వివోఏ యూనియన్ జిల్లా కన్వీనర్ చింతా మౌనిక, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి కామ్రేడ్ సర్వర్

నవతెలంగాణ-ములుగు

తాడిత పీడిత ప్రజల కోసం నిరంతరం పోరాడిన పేదల పెన్నిధి మహమ్మద్ సర్వర్ అని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి గుండబోయిన చంద్రయ్య అన్నారు. ములుగు మండలం రామచంద్రాపూర్ గ్రామంలో కామ్రేడ్ ఎండిసర్వర్ 36వ వర్ధంతి సభ సర్వ ట్రస్ట్ బోర్డు సభ్యులు తస్లీమా మహమ్మద్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య ముఖ్య అతిథులుగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సర్వర్ పేద ప్రజలకు పెన్నిదని, నీతికి నిజాయితీకి మారుపేరు ఎండి సర్వర్ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేసిన నాయకుడన్నారు. తన జీవితాన్ని ప్రజలకే ధారబోసిండని, వారి త్యాగాలు ఎన్నటికీ మరువలేమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం పురస్కరించుకొని సర్వర్ ట్రస్టు బోర్డు ఆధ్వర్యంలో రామచంద్రాపూర్ గ్రామపంచాయతీకి మహమ్మద్ తస్లీమా స్వర్గ రథం, ఐస్ బాక్స్‌ను గ్రామ సర్పంచ్ హట్కర్ కల్పన రూప్సింగ్, ఎంపిటిసి గ్రామ పెద్దల అందించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జంగిల్ సుధాకర్, బోయిని సాంబయ్య, అమరజీవి కామ్రేడ్ సిరివొమ్ముల లక్ష్మీనారాయణ కుమారుడు సిరివొమ్ముల భాస్కర్, గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సర్వర్ ఆశలను కొనసాగించాలి : బిక్షపతి గౌడ్

కామ్రేడ్ ఎండి సర్వర్ ఆశయాలను కొనసాగించాలని ములుగు జిల్లా జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు. కామ్రేడ్ ఎండి సర్వర్ 36వ వర్ధంతి సందర్భంగా రామచంద్రపూర్ గ్రామంలో సర్వర్ స్తూపం వద్ద శనివారం ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ సర్వర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమర్ రహే జోహార్ సర్వర్ ఆశయాలు కొనసాగిస్తామంటూ నినాదాలతో మార్మోగాయి. ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ కామ్రేడ్ సర్వర్ మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా పార్టీలో కీర్తిశేషులు మద్దికేయాల ఓంకార్ స్థాపించిన ఎంసీపీఐ పార్టీలో చిన్నతనము నుండే కమ్యూనిస్టు బావ జలంతో పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు ప్రజల కోసమే ప్రాణమిచ్చిన కామ్రేడ్ సర్వర్ మరణం ములుగు ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. నిస్వార్థంగా నీతి నిజాయితీగా కమ్యూనిజంలో పనిచేసి వీర మరణం పొందడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. వారి ఆశయాలు కొనసాగిస్తామని, వారి ఆశయాలుకు అనుగుణంగా కామ్రేడ్ సర్వర్ కూతురైన ములుగు భూపాలపల్లి జిల్లాల రెండు జిల్లాల అధికారి సబ్ రిజిస్టర్ మహమ్మద్ తస్లీమా కామ్రేడ్ సర్వర్ ఆశయాలు కొనసాగిస్తున్నారని అన్నారు. తస్లీమా ఒక ప్రభుత్వ అధికారి అయి ఉండి కూడా నిత్యం 24 గంటలు అనాధల కోసం ఎక్కడ ఆపది ఉంటే అక్కడ ఉండి ప్రజల కోసం పనిచేస్తున్న మహమ్మద్ తస్లీమా మరో మదర్ తెరిస్సా లాగా పనిచేస్తున్నారని, తండ్రి ఆశయాలకు అనుగుణంగా వారి కన్న కలలు నిజం కోసం నిరంతరం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పీడిత ప్రజల కోసం రైతుల కోసం నిరంతరం పనిచేస్తున్న తస్లీమా అని అన్నారు. నిజంగా చెప్పాలంటే ఎంసిపిఐ పార్టీ నిస్వార్ధంగా నీతి నిజాయితీగా బూర్జ భూస్వామ్య పెట్టుబడుదాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ ఏ ఒక్క బూర్జవ పార్టీలకు తాకట్టు పెట్టని పార్టీ ఎంసిపిఐ పార్టీ గొప్ప పార్టీ అని కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అసెంబ్లీ టైగర్‌గా పేరుగాంచిన మహోన్నతమైన మేధావి అని బిక్షపతి అన్నారు. 30 సంవత్సరాలు ఏకధాటిగా ఓటమి ఎరుగని కామ్రేడ్ మదికాయల ఓంకార్ అనిబిక్షపతి అన్నారు. ఓంకార్ అడుగుజాడల్లో నడిచి వీర మరణం పొందిన కామ్రేడ్ సర్వర్‌కు విప్లవ జోహార్లు ఘనంగా నివాళులర్పించిన ముంజాల బిక్షపతి గౌడ్ మా సర్వాపురం గ్రామంలో కూడా గుడ్ల సోమయ్య మా చిన్నతనంలో నిత్యం ప్రజల కోసం పని చేసేవాడని మా నాన్నకు గురువు గుడ్ల సోమయ్య ఎంసిపిఐ పార్టీ నాయకుడు అని అతను కూడా ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చినారని అన్నారు. మా సర్వాపూర్ కాలనీ అప్పుడు నా చిన్నతనంలో ఎం సిపిఐ పార్టీ బలోపేతంగా ఉండేదని గుర్తు చేసుకున్నారు. మంచి ప్రజా నాయకులను కొంతమంది ద్రోహులు పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామానికి కైలాస (స్వర్గ) రథం అందజేత

నిరుపేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలనే గొప్ప సంకల్పంతో జీవితం త్యాగం చేసిన స్వర్గీయ, యండి సర్వర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ఉద్యమాల పోరాట యోధుడు యండి సర్వర్ 36వ వర్ధంతి సందర్భంగా శనివారం ములుగు మండలం రామచంద్రాపురం గ్రామంలో ఆయన స్మారకస్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్వర్ జ్ఞాపకార్థంగా కైలాస (స్వర్గ) రథం రామచంద్రాపురం గ్రామానికి (గ్రామపంచాయితీకి) అందజేశారు. పేద రైతుల జీవితాలలో వెలుగులు నింపడం కోసం కృషి







చేసి, పేదరికం నిర్మూలన, సమానత్వం కోసం ప్రాణత్యాగం చేసిన సర్వర్ జీవితం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని, పుట్టిన ఊరి కోసం సేవ చేయడం అదృష్టమని, ఈ ప్రాంతం కోసం ఎంత చేసిన తక్కువేనని, మా గ్రామం రుణం తీర్చుకోలేనిదని తస్లీమా అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హట్కర్ కల్పన రూప్సింగ్, ఎంపిటిసి భూక్యా అమృత భాయ్, ఉప సర్పంచ్ వేములపల్లి అశోక్, గ్రామ కార్యదర్శి కోటేశ్వర్, గ్రామ పెద్దలు దొంతి రాంరెడ్డి, దొంతి ప్రతాప్ రెడ్డి, రాజమౌళి, బేతి రాజిరెడ్డి, గుజ్జుల లక్ష్మారెడ్డి, ఎంసిపిఐయు జిల్లా నాయకులు, కుటుంబసభ్యులు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి : ఏఐపీకేఎస్

నవతెలంగాణ-మహబూబాబాద్




రైతాంగం పండించిన పంటలను ప్రభుత్వ సంస్థలచే కొనుగోలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ములుకూరి జగ్గన్న డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లోని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జగ్గన్న మాట్లాడుతూ యాసంగి వరిపంట అమ్మకానికి వచ్చిందని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్నారు. దళారీలు ఇష్టారాజ్యంగా కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఒకవైపు అతివృష్టి, అనావృష్టిలతో పెరిగిన పెట్టుబడి ఖర్చులతో పంటలు తీస్తున్న రైతాంగం ప్రభుత్వ మద్దతు ధర లభించక దళారీల చేతిలో మోసపోతున్నారని ఆయన ఆరోపించారు. తమది రైతు ప్రభుత్వం అని గొప్పగా చెప్పుకుంటున్న కెసిఆర్ కోతలు ప్రారంభమైన ధాన్యం మొక్కజొన్న తదితర పంటల కొనుగోలుకు కేంద్రాలు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తడిసి దెబ్బతిన్న రంగు మారిన రైతు ఉత్పత్తులను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం తెస్తానని నేటికీ అమలులోకి రాకపోవటం ప్రభుత్వం చేస్తున్న రైతు వ్యతిరేక చర్యలలో భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జంపాల మల్లేష్, జానకిరాములు, ఎండి మౌలానా పాల్గొన్నారు.


సింగరేణి ప్రైవేటీకరణ రద్దు చేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం నెల్లుట్ల వద్ద సీపీఐ పార్టీ లింగాలగణపురం మండల కార్యదర్శి రావుల సదానంద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పీఎం మోడీ పర్యటనలో భాగంగా సింగరేణి ప్రైవేటీకరణను రద్దు చేయాలని శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, గిరిజన విశ్వవిద్యాలయం లాంటి రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చాలని అలాగే ప్రభుత్వ ఆస్తులను సంస్థలను అమ్మి వేయడం ప్రైవేటీకరణ చేయడం ద్వారా ప్రజలకు కష్టాలు వస్తాయని, వాటిని అరికట్టి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీరాబోయిన వీరస్వామి, బర్ల అంజయ్య, మొటికే యాదగిరి, మాచర్ల కుమార్, రేస్ కొమరయ్య, చిటూరు ఎల్లయ్య, ఏ.అర్జున్, కే.శ్రీన, సిహెచ్.రవి, పి.వెంకన్న, ఎం.శ్రీనివాస్, జే.కుమార్, జి.గట్టయ్య, బి.రామ్ నర్సయ్య రెడ్డి పాల్గొన్నారు.

కేంద్రం సింగరేణి బొగ్గులను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గం : బాదం ప్రవీణ్





ములుగు : కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనులను ప్రవేటీకరణ చేయడం దుర్మార్గ చర్యని బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆదేశానుసారం ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి మహాధర్నాలో మోదీ హటావో సింగరేణి బచావో అంటూ సింగరేణి కార్మికులతో కలిసి ములుగు బీఆర్ఎస్ నాయకులు మహాధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా ఇన్చార్జి మంత్రి తెలంగాణ రాష్ట్ర (స్త్రీ శిశు, గిరిజన అభివృద్ధి సంస్థ) శాఖామాత్యులు సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎంపీ కవిత, హాజరయ్యారు. ఈ సంద్భంగా మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణ చెయ్యడం కేంద్రప్రభుత్వం దుర్మార్గమైన చర్య అని, ఒక పెద్ద కుట్ర పూరిత ఆలోచనలతో తెలంగాణా ను అంధకారంలో పడేసెందుకే ఇలాంటి దారుణమైన చర్యకు తెర లేపిందని సింగరేణి కార్మికులతో పెట్టుకోవడం బిజెపి పతనం ప్రారంభం అయిందన్నారు. బిజెపి ప్రభుత్వం సింగరేణి ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవలని డిమాండ్ చేశారు. ములుగు పట్టణ కమిటీ అధ్యక్షుడు చెన్న విజయ్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు రాసమల్ల సురేందర్, యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ కోగిల మహేష్, ములుగు యువజన విభాగం అధ్యక్షుడు బైకాని సాగర్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు రాజా హుస్సేన్, ములుగు మండల ఉపాధ్యక్షుడు అజార్, జాకారం సర్పంచ్ దాసరి రమేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాకత్ అలీ, గజ్జి నగేష్, భూపాలపల్లి టీజీ బీకేఎస్ జనరల్ సెక్రెటరీ వాంకుడోత్ ప్రేమ్ నాయక్, ప్రజా ప్రతినిధులు కార్మికులు పాల్గొన్నారు.



సర్పంచ్ దంపతులకు ఘన సన్మానం

నవతెలంగాణ-లింగాలగణపురం

జాతీయస్థాయిలో ఉత్తమ పురస్కారం ఎంపికైన నెల్లుట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ చెట్ల స్వరూప రాణి భూపాల్ రెడ్డి దంపతులకు గ్రామ ప్రజలు వార్డు సభ్యులు శనివారం ఘనంగా సన్మానం చేశారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి శ్రమించిన సర్పంచ్ దంపతులకు ప్రతిఫలం దక్కిందని జాతీయస్థాయిలో గుర్తింపు సాధించి పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2023 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ పురస్కారాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్నికైన ఏకక గ్రామపంచాయతీ నెల్లుట్ల అని, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నేడు జాతీయ స్థాయిలో ఈనెల 17న ఢిల్లీలో ఉత్తమ పురస్కారాలు అందుకోనున్నారు. సన్మాన కార్యక్రమంలో వార్డు సభ్యులు నరసింహులు, భాస్కర్, స్రవంతి, కోఆప్షన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొమ్మును కార్పొరేట్‌లకు కట్టబెడుతున్న బీజేపీ

ఇంచార్జ్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య


నవతెలంగాణ-జఫర్‌గడ్

భారతదేశంలోని పేద ప్రజల సొమ్మును, నిత్యవసర వస్తువులు, గ్యాస్ ధరలు పెట్రోల్ ధరలు పెంచి పేద ప్రజల సొమ్మును కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వం మోడీ అని ఇంచార్జ్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి, స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే రాజయ్య పేర్కొన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో క్లస్టర్2 టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం శనివారం మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్ రెడ్డి అధ్యక్షులు సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి ఎమ్మెల్యే రాజయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు భారతదేశానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. సీఎం కేసీఆర్‌ను భారతదేశ రైతులు కోరుకుంటున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతాలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తుందన్నారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాలకు మెడికల్ కాలేజీలు ఇచ్చి, తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదని ప్రజలకు తెలియజేశారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్నవలు పొందుతుందన్నారు. రైతుల కోసం రైతుబంధు రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, ఆడపిల్ల పుడితే కెసిఆర్ కిట్టు, ఇలా అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణ అన్నిట్లో అభివృద్ధి చెందిందన్నారు. స్టేషన్‌ఘన్పూర్ నియోజ కవర్గాన్ని అనేక రిజర్వాయర్ నిర్వహించి కరువు కాటకాలు లేకుండా చేశానన్నారు. నిత్యం సంవత్సరం పొడవునా రైతు పొలాలకు మీరు అందిస్తున్న ఘనత దక్కిందన్నారు. స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గాన్ని మరో కోనసీమగా తీర్చిదిద్దానని తెలియజేశారు. రానున్న రోజుల్లో భారతదేశంలో టిఆర్ఎస్ పార్టీ, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, వైసిపి కోడారి కనకయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, సర్పంచ్ తాటికాయల అశోక్, పొన్నాల జ్యోతి నాగరాజు, ఎంపీటీసీ యారా నీలమ్మ సోమిరెడ్డి, జ్యోతి రజిత యాకయ్య, స్రవంతి మొగిలి, బల్లె వెంకట నరసింహారావు, మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్ కుమార్, తాటికాయల వరుణ్, గ్రంథాలయ డైరెక్టర్ స్వరూప, అధ్యక్షురాలు గోలి కవిత, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం స్టేషన్ పరిధిలోని పేద ముస్లిం కుటుంబలకి ఖాజా హఫీజున్నీ సాబేగం (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సీఐడీ), అబ్దుల్ హమీద్ దంపతులు రంజా న్ నెల సందర్భంగా తన తండ్రి ఖాజమొహినుద్దీన్ ఆలియాస్ గోరేమియా స్మారా కార్థం 29,250 రూపాయల విలువైన సరుకులను 45ముస్లిం పేద కుటుంబాలకి తమ స్వగృహం వద్ద శనివారం అందజేశారు. 650 రూపాయల విలువ గల కిట్‌లో 7 రకాల సరుకులను (2కిలోల బియ్యం,1కిలో సేమియా,1కిలో సెనగ పప్పు, కిలో నూనే, కిలో చక్కర,100గ్రాముల బాదం పప్పు,1కిలో గోధుమ పిండి) పంపిణీ చేశారు. రంజాన్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకునేందుకు తన తండ్రి గోరేమియా జ్ఞాపకార్థం అందజేస్తున్నామని ఖాజా హఫీజున్నీసాబేగం, అబ్దుల్ హమీద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశామ్, మున్వర్, షబ్బీర్, నవాజ్, జమలీ, పర్వీన్, నజ్మా, సకీనా బేగం, షెక్ సఫియా పాల్గొన్నారు.

మోడీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-పెద్దవంగర



హైదరాబాద్‌లో నిర్వహించిన పీఎం మోడీ సభకు మండలం నుండి బీజేపీ శ్రేణులు శనివారం తరలివెళ్లారు. సభకు వెళ్లే వాహనాలకు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు కాలం చెల్లిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, సాయిని రవి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తలారి సోమయ్య, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు జాటోత్ శంకర్, జలగం ఆనంద్, గుగులోత్ నవీన్, జాటోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ



నవతెలంగాణ-మంగపేట

మండలంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శనివారం రామ కృష్ణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు బాడిశ నాగ రమేష్ మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకోని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు చల్ల చల్లని మజ్జిగ ప్యాకెట్స్ అందజేసినట్లు తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర

నేడు మండలంలో జరిగేబీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ కోరారు. శనివారం ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను వారు నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు కోసం. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, ముత్తినేని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండీ ముజీబ్, మోత్య తండా సర్పంచ్ ధరావత్ భీమా, కొరిపల్లి మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర చారి, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్ రెడ్డి, కేశబోయిన కుమారస్వామి, రైతు కోఆర్డినేటర్లు బొమ్మిడి కృష్ణారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బండారి వెంకన్న, మాజీ ఎంపీటీసీ దంతలపెల్లి రవి, ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి దంతలపెల్లి ఉపేందర్, మండల పార్టీ సంయుక్త కార్యదర్శి మంచినీళ్ల నవీన్, ఉపసర్పంచులు మొర్రిగాడుదుల శ్రీనివాస్, ఊట్ల వీరా రెడ్డి పాల్గొన్నారు.








మోడీ రాకను నిరసిస్తూ సీపీఐ నిరసన

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా విభజన చట్టంలో పొందుపరిచిన హామలను అమలు చేయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి రావద్దని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ కు వస్తున్న సందర్భంగా మోడీ రాకను నిరసిస్తూ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పునర్విభజన చట్టం ప్రకారం చేయాల్సిన విభజన హామీలు బయ్యారం ఉక్కు కర్మాగారం, ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు, కాజీపేటలో రైల్వే కోచ్ ప్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని విభజన చట్టంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్నా హామీలు అమలు చేయలేదని మండిపడ్డారు. విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణలోఅడుగుపెట్టే అర్హత నరేంద్ర మోడీకి లేదని, రాష్ట్రానికి రావలసిన పరిశ్రమలను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని విమర్శించారు. విభజన హామీలు అమలు చేయని పక్షంలో మరో తెలంగాణ ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు కృష్ణ మూర్తి, రమేష్, శివ, మైసయ్య సైదులు, భరత్, యశ్వంత్ తదితరులు ఉన్నారు.







10వ తరగతి పరీక్షలకు 7గురు గైర్హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని 42 పరీక్షా కేంద్రాల్లో శనివారం నిర్వహించిన 10వ తరగతి పరీక్షలకు 7గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు, 99.90 శాతం మంది పరీక్షకు హాజరై రాసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి రాము ఒక ప్రకటనలో తెలిపారు. డిసిపి సీతారాం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలోని రెండు పరీక్షా కేంద్రాలను, సెయింట్ మెరీస్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేయగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఏర్పాలు చేసిన పరీక్షా కేంద్రాలను, జాఫర్‌గడ్, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, పెంబర్తిలోని పరీక్షా కేంద్రాలను డిఇఒ రాము, 15 కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు.

గ్రామ అధ్యక్షులుగా మహేందర్ ఎన్నిక



నవతెలంగాణ-బయ్యారం

మండల లంబాడీల ఐక్యవేదిక కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో లంబాడీల ఐక్య వేదిక జగ్గుతండ గ్రామ అధ్యక్షులుగా ఆంగోత్ మహేందర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల లంబాడీల ఐక్యవేదిక అధ్యక్షులు జర్పుల శ్రీను నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ మంగిలాల్, జగ్గుతండ సర్పంచ్ బొడ రమేష్, ఉద్యోగ సంఘ నాయకులు గుగులోత్ రామారావు, ఉపాధ్యక్షులు బానోత్ నాగరాజు, ప్రచార కార్యదర్శి బొడ బావుసింగ్, మల్సూర్, తులస్యా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించండి

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు.శనివారండివిజన్ కేంద్రంలోని ఒకటవ వార్డులో జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ సందర్శించారు. అనంతరం పాఠశాలలోని భోజనశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందేలా చూడాలని పలు సూచనలు చేశారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పేర్కొన్నారు. పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని తెలిపారు. పాఠశాలలో సమస్యలు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ఉన్న మున్సిపాలిటీ తరపున తగు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, శ్రీకాంత్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-తొర్రూరు

మున్సిపల్ పరిధిలోని 16 వార్డుల్లో ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం 11 వ వార్డులో చెరువు కట్ట పక్కనగల మంచినీటి బోరును, మురుగు నీరు నిల్వ ఉన్న కాల్వను సందర్శించారు. బోరు చుట్టుపక్కల ఉన్న మురికి నీరును నిల్వ ఉండకుండా బోరు మరమ్మత్తును వెంటనే చేయించాలని 11వ వార్డు కౌన్సిలర్ కర్నే నాగజ్యోతి నాగరాజుకు సూచించారు.మురికి నీరు తొలగించి డ్రైనేజీ నిర్మాణం చేయుటకు ఈ బడ్జెట్ సమావేశాలలో నిధులను మంజూరు చేయడం జరిగిందని, త్వరలోనే డ్రైనేజీ పనుల నిర్మాణం చేపట్టాలని, ఈ కాలనీలో ఉన్న మంచినీటి బోరు వద్ద మురుగునీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని తగు రీతిలో మరమ్మత్తులను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రంజిత్, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

81 వీధి కుక్కల పట్టివేత

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్కు 81 వీధి కుక్కలను తరలించామని, అందులో 67మేల్ 14ఫిమేల్ కుక్కలకి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించామని శనివారం మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు వార్డుల యందు కుక్కలను పట్టుకోవడం జరుగుతుందన్నారు. వాటికి రోజు అనిమల్ బర్త్ కంట్రోలు సెంటర్‌లోనే ఫుడ్ ప్రిపేర్ చేస్తున్నామని, వాటికి సపరేట్ కిచెన్ కూడా ఏర్పాటు చేశామన్నారు. రోజు ఐదు కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేస్తున్నామన్నారు. యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో 20 కుక్కలు ఉండేదాకా షెడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఆపరేషన్ అయిన తర్వాత వాటిని రెండు రోజులు అబ్జర్వేషన్‌లో ఉంచి వదిలేస్తామన్నారు. కుక్కలు కరిచిన కూడా ఏం కాకుండా వాటికి ఆంటీ రాబిస్ ఇంజెక్షన్లు వేస్తున్నామని, కుక్కలకు ఆపరేషన్ చేసిన తర్వాత కాల్చే స్వభావం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ వెంకన్న, అమీక్, వీరు పాల్గొన్నారు.

నిరసన దీక్షను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ములుగు

ఈనెల10న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంఘం తలపెట్టిన నిరసన దీక్షను విజయవంతం చేయాలని ములుగు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పాల్తియా సారయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి క్రిస్టియన్ దాస్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిరసన దీక్షను నిర్వహిస్తున్నట్లు క్రిస్టియన్ దాస్ తెలిపారు. ప్రతి నెల 1న విశ్రాంత ఉద్యోగుల ఉపాధ్యాయులకు పెన్షన్లు క్రెడిట్ చేయాలని వారు పేర్కొన్నారు.నెలనెల పెన్షన్లు మంజూరి చేయడంలో జరుగుతున్న జాప్యం వల్ల విశ్రాంత ఉద్యోగులు ఆర్థికంగా మానసికంగా వాపోతున్నారని పేర్కొన్నారు. ఈనెల 10న తలపెట్టిన విశ్రాంత ఉద్యోగుల నిరసన దీక్షను జయప్రదం చేయడానికి అధిక సంఖ్యలో తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులుగా వెల్పుగొండ రఘువీర్



నవతెలంగాణ-ములుగు

సామాజిక న్యాయ వేదిక నాయి బ్రాహ్మణ ములుగు జిల్లా అధ్యక్షులు వేల్పు గొండ రఘువీర్‌ను నియమిస్తూ సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్ శనివారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ అణుగారి కులాల ఐక్య వేదిక ములుగు జిల్లా సదస్సు ఏప్రిల్ 30న ములుగులో జరగనున్నదని, దళిత బహుజన కులాలను ఐక్యం చేసి కుల జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి ఫెడరేషన్‌లు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసి కులసంఘాలను బలోపేతం చేయడానికి సామాజిక న్యాయ వేదిక కృషి చేస్తుందన్నారు. కుల సంఘాల ఐక్యత కొరకు సామాజిక న్యాయ వేదిక లో చేరాలని రవి యాదవ్ పిలుపునిచ్చారు. రఘువీర్ కు కండు వా కప్పి ఆహ్వానించారు. ప్రతి కుల సంఘం సామాజిక న్యాయ వేదిక లోచేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నం మోహన్ కుమార్, చల్లా ప్రసాద్, రాజేందర్, ఓదెలు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన కూలీ డబ్బులు



నవతెలంగాణ-పెద్దవంగర

కూలీ డబ్బులు ఓనిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. ఈ సంఘటన మండల పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన దుర్సోజు మురళి (55), కుల వృత్తి వడ్రంగితో పాటు కూలీ పనులు చేసుకుంటూ, జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ముత్తినేని రాములుకు ఇటీవల కూలీ పనులకు వెళ్లాడు. కూలీ డబ్బులు ఇవ్వాలని కోరగా ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో తాగి ఉన్న మురళి, రాములుకి చెందిన ప్రైవేటు బస్సు అద్దాలు పగలగొట్టాడు. దీంతో కోపోద్రిక్తుడై రాములు కర్రతో మురళి పై దాడి చేశాడు. తీవ్ర గాయాలు కావడంతో మురళి మృతి చెందాడు. తల్లి దుర్సోజు ఐలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వనదేవతలను దర్శించుకున్న పోలీస్ బాస్‌లు

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారంలోని వనదేవతలను శనివారం ఏటూర్ నాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్, భద్రాచలం ఏఎస్పి పంకజ్ ఐపీఎస్‌లు, స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావుతో కలిసి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తల్లిదండ్రులతో కలిసి సందర్శించి, దర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు డోలు వాయిద్యాలతో వారికి ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. పూజారులు అధికారులుపోలీస్ అధికారులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వనదేవతల ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు, పూజారులు, సిఆర్పిఎఫ్, సివిల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రాల హక్కులను హరిస్తున్న మోడీ : మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్రానికి అనేకమార్లు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలు, తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలోని హామీలను మరచి నేడు రాష్ట్రానికి రావడం విచారకరమని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. గత తొమ్మిది ఏండ్లలలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా రాష్ట్రానికి వస్తున్న మోడీ తెలంగాణ రాకను నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గతంలో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నేటికి నెరవేరలేదన్నారు. తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేటకు ఇస్తాననిచెప్పి నేటికీ నిధులు కేటాయించలేదని ఆరోపించారు. అదేవిధంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకికూడా నిధులు కేటాయించలేదని, ఎన్‌టిపిసి విద్యుత్ కేంద్రాన్నిఏర్పాటు చేస్తామని దానిని కూడా విస్మరించారని, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని నేటికీ ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. ఆంధ్రాలో పోలవరానికి జాతీయ హోదా ఇచ్చినట్టు తెలంగాణలో ఏదైనా సాగు నీటి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వాలన్నారు. కాళేశ్వరం, రంగారెడ్డి-పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తారు అనుకుంటే దానికి అతీగతి లేదన్నారు. కృష్ణ బోర్డును ఏర్పాటు చేసి తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవడం వల్ల నేటికీ రాష్ట్రాల నీటి వాటా తేల్చలేదన్నారు. చివరకు రాష్ట్రాల పరిధిలోని అధికారాలను కూడా తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే విద్యా, విద్యుత్‌కు సంబంధించి హక్కులను తమ ఆధీనంలోకి తీసుకొని ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగాన్ని కారు చౌకగా ప్రైవేటు వాళ్లకు కట్టబెడుతున్నారని ఈ విధానాలకు పూర్తిగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని నడిగూడెం-బీబీనగర్ రైలు మార్గాన్ని డబ్లింగ్ చేస్తామని నేటికి చేయలేదని, కాజీపేట, మాచర్ల రైల్వే లైన్‌కు గతంలో 10 కోట్లు కేటాయించి సర్వే చేయాలని, సర్వేచేసిన నేటికి నిధులు కేటాయించలేదన్నారు. గతంలో మంజూరు చేసిన ఐటిఐఆర్ ప్రాజెక్టును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మోడీ రాకను రాష్ట్ర ప్రజల నిరసనను అర్థం చేసుకొని గతంలో ఇచ్చిన వాగ్దానాలు, విభజన హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరో మారు తెలంగాణ రాష్ట్రానికి వస్తే భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ప్రజల ఆగ్రహానికి మోడీ గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రధాని మోడీ తెలంగాణలోని ప్రభుత్వ రంగ ఆస్తులను అమివేస్తూ తెలంగాణ రాష్ట్ర విభజన చట్టాన్ని పక్కనపెట్టి రాష్ట్రాన్ని అస్థిర పరిచేలా కుట్ర చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని ఫ్లోరైడ్ ప్రాంతమైన నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్బిసి, డిండి ఎత్తిపోతల పథకం, రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుగాని కనీసం జాతీయ హోదా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణలోని సహజ వనరులు, సింగరేణి ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. గతంలో రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో మోడీ సింగరేణిని ప్రైవేటీకరణ చేయమని చెప్పి నేడు బొగ్గు గనులకు టెండర్లు వేయటం సిగ్గుచేటని విమర్శించారు. అబద్దాలకోరు మోడీ ఇప్పటికైనా గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, సాంబరాజు, యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, పట్టణ నాయకులు బాల్నే వెంకట మల్లయ్య, రామావత్ మీట్యా నాయక్, కళ్యాణ లింగం, దడిగ సందీప్, అన్నే బోయిన రాజు, రామచోక్యం మల్లేష్, రాజ్, సాయి, పాష, గోపి పాల్గొన్నారు.

విభజన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-బయ్యారం

భారత ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా తెలంగాణ విభజన చట్టంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ అమలు చేయాలని మోడీ గో బ్యాక్ అంటూ శనివారం సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా బయ్యారం సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ప్లే కార్డ్స్‌తో మోడీ గో బ్యాక్ అంటూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపెల్లి రవి మాట్లాడుతూ విభజన చట్టంలో భాగంగా తెలంగాణలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, అలానే ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని, విభజన చట్టం చేశారని అన్నారు. ఆంధ్రకు పోలవరం ప్రాజెక్టు ఇచ్చారు కానీ తెలంగాణకు బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇవ్వటానికి మోడీ ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపిందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని చెప్పడం తెలంగాణ ప్రజలకు చాలా బాధాకరమని అన్నారు. విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ హామీలను తుంగలోదొక్కి ఈరోజు హైదరాబాద్ నగరంలో మాకు అవకాశం ఇవ్వండి అంటూ మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు అవుతుందన్నారు. హామీలు అమలు చేయని మోడీ గోబ్యాక్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం, బయ్యారం సంయుక్త మండల కమిటీ సభ్యులు పూజల లచ్చన్న, కష్టాల శ్రీను, టౌన్ కమిటీ సభ్యులు ముత్యాల భద్రయ్య, భక్తుల ధనంజయ, ఎస్.కే జానీ, గండు గుట్టయ్య, జల్లి వెంకన్న, వాసంశెట్టి అప్పయ్య, ముసిగింపుల రాముడు తదితరులు పాల్గొన్నారు.

నిరసన దీక్షను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

విశ్రాంత ఉద్యోగులకు ప్రతి నెల 1న పింఛన్ అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే నిరసన దీక్షలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెన్షనర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వి ప్రసాద్ రావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ హనుమంత ప్రసాద్ తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇవే కాకుండా రావలసిన 3 డీఆర్ ప్రకటించాలని, గతంలో ఉన్న మాదిరిగా సీనియర్ సిటిజన్స్‌కు రైలు ప్రయాణ చార్జీలలో 40 శాతం రాయితీ పునరుద్ధరించాలని, బస్సు చార్జీలలో ఏపీలో మాదిరిగా 40 శాతం రాయితీ ఇవ్వాలని, పెన్షనర్లను ఆదాయ పన్ను పరిధి నుండి తప్పించాలని, కొత్త పిఆర్సి 2023 కమిటీ వేయాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలని, ఈహెచ్ఎస్ స్కీం కింద హెల్త్ కార్డులపై కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రిలలో నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని, గరిష్ట పరిమితి తొలగించాలనే డిమాండ్లతో నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించామని వారు తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు గుడి రాంప్రసాద్, శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, కన్నయ్య, సత్తిరెడ్డి, అంజమ్మ, మీరా, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రామప్పలో ఘనంగా వారసత్వ ఉత్సవాలు

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా కార్యక్రమాలు - అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి



నవతెలంగాణ-ములుగు

ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని (ఏప్రిల్-18) పురస్కరించుకొని రూపొందించిన వాల్ పోస్టర్‌ను మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి, శంకర్ నాయక్, వరంగల్ మహా నగర మేయర్ గుండు సుధారాణి, ములుగు, భూపాలపల్లి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేష్ మిశ్రాలతో కలిసి హనుమకొండ లోని హరిత హెూటల్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, కాకతీయుల కాలంలో క్రీస్తు శకం 1213లో నిర్మించిన రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ (జూలై-25, 2021) హోదా దక్కింది. రామప్ప కట్టడం యునెస్కో జాబితాలో చోటు సంపాదించుకోవడం భారతీయులందరికీ గర్వకారణం. యునెస్కో రామప్పకు వారసత్వ హోదా ఇవ్వడం ద్వారా ఎనిమిది వందల సంవత్సరాల నాటి రామప్ప దేవాలయానికి తగిన గుర్తింపు లభించింది. జాతీయ వారసత్వ సంపదగా ఉండి, అంతర్జాతీయ గుర్తింపు పొందిన రామప్ప ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంది. కాబట్టి, కేంద్రం కూడా కొన్ని నిధులు ఇచ్చి రామప్పను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర సహాయం కోసం ఎదురు చూడకుండా సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం తరపున రూ.4.21 కోట్ల నిధులు మంజూరు చేసి, పరిరక్షణ పనులు చేపట్టారు. గ్రామీణాభివృద్ధి శాఖ నుండి రూ.10 లక్షల రూపాయలను మంజూరు చేశారని, మరిన్ని నిధులను సమకూరుస్తామని మంత్రులు తెలిపారు. ఈ వేడుకలలో ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్, ప్రముఖ డ్రమ్స్ వాయిద్య కారుడు శివమణి, సింగర్ కార్తీక్, ఫ్లూటిస్ట్ నవీన్‌తో పాటు 300 మంది కళాకారులు తమ ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకునేలా అద్భుతమైన సంగీత విభావరినీ ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అలాగే ఇటీవల బాగా ప్రజాదరణ పొందిన బలగం సినిమా ప్రదర్శన పై కూడా ఆలోచన చేస్తున్నట్లు మంత్రులు తెలిపారు.

అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు శ్రమించాలి

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలో కాంగ్రెస్‌ని అధికారం లోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త లక్ష్య సాధనతో శ్రమించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనుముల మల్లారెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల స్థాయివిస్తృత సమావేశానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణతో కలిసి ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు గ్రామ గ్రామాన బూత్ స్థాయిలో వివరించాలని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు.రైతు రుణమాఫీ ఇంతవరకు అమలు చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుబంధు పేరుతో రైతులకు అందించే రాయితీలన్నింటిని ఎత్తివేసారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి చిలువేరు పెంటయ్య, కారుపోతుల శ్రీనివాస్, ముత్తారం ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్, బమ్మెర సర్పంచ్ జలగం నాగభూషణం, సేవాదల్ ఆర్గనైజర్ గుగ్గిళ్ల ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాసు హరీష్,ఎస్సీసెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, ఎస్టిసెల్ అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్‌రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు కొండ శ్రీను, భార్గవ్, రమేష్ నాయక్, సోమేశ్వర్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు పట్టణ అభివృద్ధికి కృషి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ప్రతీ వార్డులో 50 లక్షల నిధులతో సిసి రోడ్ నిర్మాణం చేపట్టామన్నారు. శనివారం ఆరో వార్డులో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహాయ సహకారాలతో తొర్రూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. తొర్రూర్ మున్సిపాలిటీ రానున్న రోజుల్లో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, వైద్య వ్యవస్థను బలోపేతం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో భారసా టౌన్ వైస్ ప్రెసిడెంట్ రాయిశెట్టి ఉపేందర్, వార్డ్ అభివృద్ధి కమిటీ సభ్యులు గార నర్సయ్య, గార మల్లేష్, గార వీరస్వామి, గార సాయిలు, గార అనిల్, మంగలపెల్లి శ్రీకాంత్, గార కష్ణ, గార శేఖర్, మున్సిపాలిటీ జవాన్ రాజశేఖర్, సిబ్బంది నల్ల ఉప్పలయ్య, మాచర్ల మురళి,రబ్బరు లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధిలో రోడ్లు ప్రధానం : గుడిపూడి



నవతెలంగాణ-మరిపెడ

అంతర్గత రోడ్ల నిర్మాణంతో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు రవాణా సౌకర్యలం మెరుగు అవుతుందని, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చొరవతో నేడు మరిపెడ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు.శనివారం ఆయన మరిపెడ 8వ వార్డు పరిధిలోని పీఏసీఎస్ గోదాం నుంచి జాతీయ రహదారి వరకు నిర్మిస్తున్న సీసీ పనులను పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పట్టణాలను వేగంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. కార్యక్రమంలో మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, డైరెక్టర్ బాలకష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ భానోత్ కిషన్ నాయక్, నందారపు నగేష్, బొలగాని శ్రీనివాస్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు దిగజర్ల శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, దుస్సా నరసయ్య, బీలు నాయక్, పిఎసిఎస్ సీఈవో నరేష్, టీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ గోల్కొండ వెంకన్న పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో విద్యుత్ వినియోగదారుల సదస్సు



నవతెలంగాణ-తాడ్వాయి

సోమవారం వెంకటాపూర్(ములుగు-వెంకటాపూర్) మండలంలో రైతు వేదిక ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(సిజిఆర్ఎఫ్) నిర్వహించనున్నట్లు, విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని సిజిఆర్ఎఫ్ చైర్పర్సన్ పి.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ పి.సత్యనారాయణ మాట్లాడుతూ తాడ్వాయి, గోవిందరావు పేట, ములుగు, వెంకటాపూర్ మండలాల విద్యుత్ వినియోగదారులకు సోమవారం వెంకటాపూర్(ములుగు-వెంకటాపూర్) మండలంలో రైతు వేదిక ఆవరణలో నిర్వహించినట్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లో,హై వోల్టేజ్, విద్యుత్ కనెక్షన్లలో జాప్యం, బిల్లింగ్ సరఫరాలో అంతరాయం, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు, నూతన సర్వీసులు, సర్వీస్ పేరు మార్పు, లోపాలు ఉన్న మీటర్లను మార్చడం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్నా హెచ్చు మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు.ఈ ఫిర్యాదులను సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వీకరించబడుతుందని పేర్కొన్నారు. తాడ్వాయి మండలంలోని టీఎస్ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్పర్సన్ కోరారు.

గిరిజనేతర కులాలు కలపాలనే తీర్మాణం వెనక్కు తీసుకోవాలి



నవతెలంగాణ-వెంకటాపురం

11 గిరిజనేతర కులాలను ఆదిమ తెగల్లో కలపాలని శాసన సభలో చేసిన తీర్మాణం వెంటనే ఉపసంహరించుకోవాలని నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొరస నర్సింహా మూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వెంకటాపురం మండల కేంద్రంలోని ఏఎన్ఎస్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడారు.ప్రభుత్వం ఆదివాసీల పట్ల దుర్మార్గంగా వ్యవరిస్తుందన్నారు. రాజకీయ సామజిక చైతన్యం కలిగిన 11 గిరిజనేతర కులాలను ఆదిమ తెగల్లో కలిపి అసలైన ఆదివాసీలను అంతం చేయాలని కేసీఆర్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. గిరిజనేతర కులాలను చేర్చి ఎలాగైనా అధికారం చేజిక్కించు కోవాలని కెసిఆర్ ఆలోచన అన్నారు. ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టడానికి మేధావులు, విద్యావంతులు,ఆదివాసీ సంఘాలు సంఘటితమై ప్రజలను చైతన్యం చేసి బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కుంజ మహేష్, భవాని, ఇర్ప బాబు, అట్టం శివ, నానీబాబు పాల్గొన్నారు.

ఒలంపియాడ్ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇండియన్ నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ రెండవ స్థాయి ఫలితాలలో మానుకోట శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు 108 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో మధు మాట్లాడారు. జనవరి 2023 మాసంలో జరిగిన ఒలంపియాడ్ సెకండ్ లెవెల్ పరీక్షలో ఎంటిఎస్‌టిలో 38 మంది, ఎస్‌టిఎస్‌టిలో 37 మంది, జిటిఎస్‌టిలో 44 మంది, ఈటిఎస్‌టిలో 40 మంది, ఏటీఎస్ వల్ల 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఆల్ ఇండియా స్థాయిలో మొదటి ఐదు బహుమతులు శ్రీ చైతన్య విద్యార్థులు గెలుపొందగా 78 మంది గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. 23 మంది కన్సోలేషన్ ప్రైజెస్ సాధించగా మెరిట్ సర్టిఫికెట్లు ప్రశంసా పత్రాలు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ప్రిన్సిపాల్ దాసరి మధు, వైస్ ప్రిన్సిపాల్ భార్గవి, డి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



సోలార్ బ్యాటరీ దొంగల అరెస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి

వీధి దీపాల కోసం ఏర్పాటు చేసిన సోలార్ బ్యాటరీలను దొంగతనాలకు పాల్పడిన దొంగలను శనివారం అరెస్టు చేశామని పాలకుర్తి ఎస్సై తాళ్ల శ్రీకాంత్ తెలిపారు. పాలకుర్తి గ్రామానికి చెందినగుంజే శ్రీకాంత్, ఆలకుంట్ల రమేష్, గుంజె శంకర్‌లు ఈనెల 4న ఒక ముఠాగా ఏర్పడి జల్సాలు చేయాలనే ఆలోచనతో సోలార్ బ్యాటరీల దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు. రోడ్డు ప్రక్కన ఉన్న సోలార్ స్తంభాలకు బిగించి ఉన్న సోలార్ బ్యాటరీలను దొంగలించి అమ్మే క్రమంలో పోలీసులు దొంగలను పట్టుకొని బ్యాటరీలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

రజక ఫెడరేషన్‌కు పాలకవర్గాన్ని నియమించాలి

రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలో రజకుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన రజక ఫెడరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం పాలకవర్గాన్ని నియమించాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 29,30 తేదీలలో జరిగే రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభల కరపత్రాన్ని శనివారం మండల కేంద్రంలో గల రజక కమ్యూనిటీ హాల్లో ఆవిష్కరించారు. అనంతరం ఆ సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశానికి రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్‌తో కలిసి ఆశయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పరిష్కరించుకునేందుకు జనగామ జిల్లా కేంద్రంలో ఈనెల 29,30 తేదీలలో రాష్ట్ర మూడవ మహాసభలను నిర్వహిస్తున్నామని, రాష్ట్ర మహాసభలను రజకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రజకులకు రాష్ట్ర ప్రభుత్వం రుణాలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం,ముత్తారం మాజీ సర్పంచ్ భూమ రంగయ్య, జిల్లా నాయకురాలు రాపర్తి మంజుల, లొంక ఐలయ్య, దూదిగాని లింగయ్య, రెడ్డిరాజుల రమేష్, రెడ్డిరాజుల నారాయణ, రెడ్డిరాజుల గురువయ్య నాగరాజు, భోనగిరి యాకస్వామి, ఉపేందర్, ఎల్లయ్య, గుమ్మడిరాజుల పాపయ్య, లొంక శ్రీను, పోచంపల్లి కొండయ్య, పోచంపల్లి చంద్రయ్య, చిట్యాల మధు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతితోనే జిల్లా పంచాయతీకి అవార్డు

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన జెడ్పీ చైర్మన్ జగదీష్



నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న పల్లె ప్రగతి కార్యక్రమంతో పల్లెలు పురోగతిని సాధించి ఉత్తమ పంచాయతి అవార్డులకు ఎంపిక అయ్యాయని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాతూ రాష్ట్ర సిఎం కేసీఆర్ గ్రామాలలో స్మశాన వాటికలు, పల్లె ప్రగతి, క్రీడా మైదానాలు, అంతర్గత రోడ్ల నిర్మాణంతో పల్లెలు అభివృద్ధి పథంలో ముందున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించిన సిఎం కేసీఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సాత్ వికాస్ పురస్కార్ ములుగు జిల్లా పంచాయితి ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. కలెక్టర్ కృష్ణ ఆదిత్య అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అవార్డు సాధ్యమైం దని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈనెల 17నఅందించే ఉత్తమ జిల్లా పంచాయతి అవార్డు ములుగు జిల్లాకు రావడం గర్వంగా ఉందన్నారు. ములుగు జిల్లా పంచాయతి రెండవ స్థానంలో నిలిచి రూ. 3 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని అందుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈనెల17న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు. జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, సిఇఓతో కలిసి ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలిపారు.

కోడి పందాల రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండల చెరుకూరు గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం కోడి పందేలాట నడుస్తుందన్న నమ్మదగిన సమాచారం మేరకు, కోడి పందేలా స్థావరాలపై వాజేడు పోలీసులు దాడులు నిర్వహించి,కోడి పందే రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. దాడుల్లో మూడు కోడి పుంజులు, ఐదు మొబైల్ ఫోన్స్, 36, 900నగదు స్వాధీనం చేసుకున్నారు.అదుపులోకి తీసుకున్న 11 మంది వ్యక్తులు ఏటూరునాగారం మండలం రోయ్యూరు గ్రామానికి చెందిన వారీగా గుర్తించి, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రేక అశోక్ తెలిపారు.







ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కాజీపేట

అప్పుల భాదతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన విశాద ఘటన కాజీపేట మండలం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఘటనకు సంభందించి మతుడి భార్య నార్లగిరి రజిత పోలీసులకు ఇచ్చిన పిర్యాదు ప్రకారం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన మతుడు నార్లగిరి కర్ణాకర్ (45) భార్య, కూతురు, కుమారుడితో గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. రోజులాగానే శనివారం ఉదయం వ్యవసాయ భూమివద్దకు వెళ్ళిన భార్య, కూలీలు కర్ణాకర్ ఉరివేసుకొని మృతి చెంది ఉండడాన్ని గమనించినట్లు తెలిపారు. ఆర్థిక కష్టాలు, అప్పుల భాదతోనే తన భర్త ఆత్మహత్యకు పాల్పడినట్లు మతుడి భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాధితులకు పుట్ట పరామర్శ



నవతెలంగాణ-మహాదేవపూర్

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కిరణ్ హాస్పిటల్ లో చికిత్స పొందు తున్న మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్ ఉమ్మడి మండలం లెంకల గడ్డ గ్రామానికి చెందిన అగ్గుశారదా, శంకరంపల్లి గ్రామానికి చెందిన సూరం శ్రీనివాస్, కాటారంకు చెందిన దిండు రవికుమార్, ధన్వాడ గ్రామానికి చెందిన శనిగరపు సువర్ణ, అంకు శపూర్ గ్రామానికి చెందిన అనూష, నర్సింగపూర్ గ్రామానికి చెందిన అనసూర్యలను శనివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వై ద్యం అందించాలని డాక్టర్లను చైర్మన్ పుట్ట మధూకర్ కోరారు.

నాణ్యతా లోపంతో డ్రైనేజీ నిర్మాణం
పట్టించుకోని పంచాయతీ రాజ్ అధికారులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్లలోని ఒడ్డెర కాలనీ 13వ వార్డులో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్న గుత్తేదారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా జరుగుతున్న పరిస్థితినెలకొంది. పనులపై పర్యవేక్షణ చేయాల్సిన పంచాయతీ రాజ్ అధికారులు మామూళ్లకు తలొగ్గి ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. జాతీయ గ్రామీణ హామీ ఉపాధి నిధులు రూ.2.50 లక్షలతో నిర్మాణం చేపడుతున్న డ్రైనేజీ పనులు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నాణ్యమైన సిమెంటు, ఇసుక, కంకర వాడక పోవడమే కాకుండా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో డ్రైనేజీ నిర్మాణం మూనాళ్ళ ముచ్చటగా మారే ప్రమాదం పొంచి ఉందని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలుపాటించి పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులకు పనులపై పర్య వేక్షణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సంయుక్త కార్యదర్శిగా ధన్‌సింగ్‌నాయక్

నవతెలంగాణ-మహాముత్తారం

మహా ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శిగా ధన్ సింగ్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రివర్యులు మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శిగా నిమ్మగూడెం గ్రామానికి చెందిన సునావత్ ధన్‌సింగ్‌నాయక్‌ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో పీసీసీ బెల్లంకొండ కిష్టయ్య, గోస్కుల సత్యం, మేకల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహా దీక్షను విజయవంతం చేయాలి
డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-కాటారం

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 11న ఇందిరాపార్క్‌లో జరిగే విద్యార్థి నిరుద్యోగ మహా దీక్షను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వరసగా పేపర్ లీకుల ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి కనీస స్పందించడం లేదని విద్యార్థులకు భరోసాఇచ్చేలాగా ప్రభుత్వ స్పందించాలని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ పై కూడా ప్రభుత్వం ప్రకటనలు నిరుద్యోగులకు భరోసా ఇచ్చేలాగాలేవని. ఈ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్రమైన న్యాయ విచారణ జరిపించాలని, గ్రూప్1, ఇతర పరీక్షలు వాయిదారద్దు వలన నష్టపోయిన విద్యార్థులకు నెలకు రూ.20 వేల నష్టపరం అందించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలకు పాల్పడిన వ్యక్తులను రిమాండ్‌తో సరిపెట్టకుండా వారిపై విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. చైర్మన్, సభ్యులను సెక్రెటరీలను రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత ఈ మహాదీక్షను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని శ్రీకాంత్ కోరారు.

ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొడవటంచ ఆలయంలో లక్ష్మీనరసింహస్వామి లోకకళ్యాణం శనివారం పూజారులు ఘనంగాజరిపించారు. ప్రతీ నెలలో వచ్చే శ్రీ నసింహస్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో ఉదయం స్వామివారిని గ్రామంలోని మాడవీధుల గుండా ఊరేగించారు. అనంతరం స్వామివారికి సుదర్శన-నారసింహ హోమం, స్వామివారి అభిషేకం జరిపించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి లోక కళ్యాణాన్ని పూజారులు వేద మంత్రోశ్చరణలు, డప్పు చప్పుళ్ల మధ్య, కన్నుల పండుగగా స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్నారు. ఈ కళ్యాణంలో భాగంగా 11 దంపతుల జంటలు పూజలో పాల్గొన్నారు. భక్తులతో ఆలయం గోవిందా నామ స్మరణతో మార్మోగిపోయింది. కార్యక్రమంలో ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ ఆలయ చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్‌రెడ్డి ఆలయ డైరెక్టర్లు సుమన్ కుమారస్వామి తిరుపతి లింగయ్య, ఆలయ సిబ్బంది రవీందర్, శ్రావణ్, సుధాకర్, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఇందు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని జమా మజీద్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఆదివారం సాయంత్రం ఉన్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్.శనివారం తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి వర్యులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హాజరుకానున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజాప్రతినిధులు అన్ని విభాగాల నాయకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

తేనేటి విందుకు హాజరైన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కటకం అశోక్ ఇటీవల నూతన గృహప్రవేశం చేయగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ ఎమ్మెల్యే సోదరుడు శీనుబాబు శుక్రవారం రాత్రి తేనెటీవిందుకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఇదే కార్యక్రమంలో ఇటీవలమంథని డివిజన్లెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ గాఎన్నికైన కారం గల తిరుపతి గౌడ్ నుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబుమండల అధ్యక్షులు ఎండి.అక్బర్‌ఖాన్, ఎంపిటిసిఆకుతోట సుధాకర్ కాంగ్రెస్ రామ్మోహన్ రావునాగరాజు చేకుర్తి శంకరయ్యబుర్రి శివరాజు చిట్టిసోషల్ మీడియాఇన్చార్జి నవీన్సీనియర్ నాయకులు యూత్ నాయకులు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ప్రధాని గో బ్యాక్ అంటూ సీపీఐ నిరసన



నవతెలంగాణ-నర్సంపేట

ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాడని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. శనివారం అంబేద్కర్ సెంటర్లో సీపీఐ ఆధ్వర్యంలో ప్రధాని గోబ్యాక్ అంటూ నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలైన గిరిజన విశ్వవిద్యాలయం, బయ్యారం ఉక్కు కర్మాగారం,ఎయిమ్స్ లాంటి హామీలను అమలుపర్చకుండా కనీసం వాటి అమలు కోసం ప్రయత్నం చెయ్యకుండా ప్రధాని మోడీ తెలంగాణకు రావడం అన్యాయమని అన్నారు. రామగుండంలో సింగరేణిని ప్రైవేట్ పరం చెయ్యబోము అని హామీ ఇచ్చి మళ్ళీ మూడు గనులకు టెండర్లు పిలవడం ఒక ప్రధాని స్థాయి వ్యక్తి రాజకీయాల కోసంఅబద్ధాలు ఆడటం ఘోరమైన తప్పిదామని విమర్శించారు. జీఎస్టీ ద్వారా వచ్చిన రూ.20 లక్షల కోట్లలో 17 లక్షల కోట్లు పేద, మధ్య తరగతి ప్రజల నుండి వసూలు చేసినట్టు సాక్షాత్తు పార్లమెంట్లో ప్రకటించారని గుర్తు చేశారు. పన్నులు చెల్లించేది పేద, మధ్య తరగతి ప్రజాలైతే పన్నుల రూపంలో ఇచ్చిన రుణాలను మాఫీ చేయించుకొని లాభ పడేది సంపన్నులన్నారు. పన్నులు పెంచి పేద ప్రజలపై భారం మోపి ప్రధాని సంపన్నులకు దోచిపెడుతున్నడని దుయ్యబట్టారు. 75 ఏళ్ల చరిత్రలో ఎన్నడు నష్టపోని ఎల్ఐసీ మోడీ విధానం వల్ల అతని మిత్రుడైన ఆదానికి అప్పుచెప్పడం వల్ల రూ.75 వేల కోట్లు నష్టపోయిందని తెలిపారు.దీనిపై మాత్రం నోరు మేధపట్లేదన్నారు. అదే ప్రతిపక్షాలు ప్రజలకువాస్తవాలు బయటపెట్టగా దాన్ని నుంచి దృష్టి మళ్లించేందుకు విద్వేషపూరిత ప్రచారం చేస్తూ రాజకీయ పుబ్బ గడుపుకుంటున్నాడని ఎద్దేవాచేశారు. ఇప్పటికైనా ప్రధాని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో నిరసనలు మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నర్సంపేట మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత గడ్డం నాగరాజు, చెట్టే మమత ,హంస ,మంజుల, వడ్లకొండ యశోద, ఎండీ.పాషా, దండిగల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాజు మృతికి బాధ్యులైన అటవీ శాఖ అధికారులను అరెస్టు చేయాలి
రూ.50 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాలని మంత్రులకు గిరిజన నేతల వినతి పత్రం



నవతెలంగాణ-భూపాలపల్లి / మల్హర్‌రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం ఎడ్లపల్లి గ్రామానికి చెందిన భూక్యా రాజు నాయక్ అటవీశాఖ అధికారుల వేధింపులతో రెండు రోజుల క్రితం మృతి చెందగా రాజు నాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, వారి కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని అతని మతికి బాధ్యులైన అటవీశాఖ సెక్షన్ అధికారి, బీట్ అధికారిని వెంటనే అరెస్టు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి, లంబాడి ఐక్యవేదిక,సంఘనాయకులు శనివారం జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజు నాయక్ గత 25 ఏళ్లుగా ఐదు ఎకరాల పోడు భూమిని సాగు చేస్తుండగా గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాన్ని ఇచ్చి ఉన్నదని వారు పేర్కొన్నారు, ప్రకారం గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేయబడ్డ హక్కు పత్రాలు ఉన్నప్పటికీ ఇక్కడి అటవీశాఖ అధికారులు ఈ హక్కు పత్రాన్ని ధిక్కరించి రాజు నాయక్‌ను గత 20 సంవత్సరాల నుంచి నానా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అటవీ శాఖ అధికారుల వేధింపుల వల్ల పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని దురదృష్టం కొద్దీ మృత్యువాత నుండి బయటపడగా అదే వేధింపులతోని మృతిచెందడం బాధాకరమని వారు పేర్కొన్నారు. బాధిత అటవీశాఖ అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అటవి శాఖ సెక్షన్ అధికారి, రేంజ్ అధికారి,బీట్ అధికారిని విధుల నుంచి తొలగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అజ్మీర పూల్ సింగ్ నాయక్,జిల్లా అధ్యక్షుడు అజ్మీర సమ్మయ్య నాయక్, లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు అజ్మీర తిరుపతి నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ కాటారం మండల అధ్యక్షుడు నాయక్, బోడ బాలాజీ నాయక్, మూడ్ బాలాజీనాయక్, అజ్మీర రాజు, అజ్మీర రాజు నాయక్, బానోత్ రాజేందర్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యూపీఏను మించిన మోడీ సర్కార్ : పుట్ట మధుకర్



నవతెలంగాణ-మహాదేవపూర్

ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ సర్కార్‌ను మించి దుర్మార్గమైన పాలన అందిస్తోంది మోడీ సర్కార్ అని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణలోని సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి అంబేడ్కర్ సెంటర్లో జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్వర్యంలో సింగరేణి కార్మికులతో కలిసి చేపట్టిన ధర్నా కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ ,భూపాలపల్లి జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ , ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న మంథని నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి,పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో బొగ్గు బావులను ప్రైవేకరిస్తామని చెప్పిఅబాసుపాలైందని, అలాగే కాంగ్రెస్‌పార్టీ అవినీతిలో ఇరుక్కుపోయిందని ఆయన గుర్తు చేశారు. యూపీఏ సర్కార్ కంటే మేమేమి తక్కువ అన్నట్లుగా మోడీ సర్కార్ వ్యవహరిస్తోందని, యూపీఏ తర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ బొగ్గు బావుల ప్రైవేటీకరణను చట్టం చేసి మేము కూడా అమ్ముకుతాంటామని ముందుకెళ్తుందని ఎద్దేవా చేశారు. దేశంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నాచీకటే తప్ప వెలుగులు ఉండవన్నారు. సింగరేణి బొగ్గుబావులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఈక్రమంలో ప్రజలు, ఉద్యోగుల ఆకాంక్ష కోసం ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సింగరేణి సంస్థకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని చాటి చెప్తున్నామన్నారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని మరిచిన ప్రధాని మోడీ



నవతెలంగాణ-భూపాలపల్లి

వెనుకబడిన ప్రాంతాల అభివద్ధి మరిచిన మోడీ ప్రభుత్వానికి తెలంగాణ రా ష్ట్రంలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదని సిపిఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శనివారం భారత ప్రధాని మోడీ హైదరాబాదు పర్యటనకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దకలిసిన హక్కులు వాటాలను కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తూ నిర్లక్ష్యం చేస్తూ వివక్షతను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నదన్నారు. సింగరేణిలో మరోసారి బొగ్గు గనులను వేలానికి కేంద్రం నిర్ణయం తీసుకున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నింటిని ఒక్కొక్కటిగా ప్రైవేటు కార్పోరేట్ సభ్యులకు కట్టబెట్టేందుకు కుట్రబన్నుతున్నదన్నారు. మోడీ సర్కార్ బయ్యారంలో ఉక్కు, ములుగులో గిరిజన హార్టికల్చర్ యూనివర్సిటీ, కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ పూసే ఎత్తటం లేదన్నారు. మంజూరైన ఐటిఐఆర్ ను రద్దు చేసిందని, కష్ణా నది జలాల పంపిణీ పంచాయతీపై రివర్ మేనేజ్మెంట్ బోర్డు ఏర్పాటు చేసి రెండునదులను తన పరిధిలోకి లాక్కుందన్నారు. గిరిజన వెనుకబడిన ప్రాంతాల అభివద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, సకినాల మల్లయ్య శ్రీధర్ ,రమేష్ ,రాజేందర్, మహేందర్, కుమార్, అన్న రవి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం
కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

క్రీడలతోనే మానసికోల్లాసం అని కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్, బ్యాడ్మింటన్, క్యారమ్స్ డబుల్స్, సింగిల్స్ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోకారెడ్డి మాట్లాడుతూ కిట్స్ ఇండోర్ స్టేడియంలో మహిళలు, పురుషులకు వేర్వేరుగా శారీరక దఢత్వం కోసం కిట్స్ వరంగల్ యాజమాన్యం అత్యాధునిక ఆటోమేటెడ్ వ్యాయామ పరికరాలను సమకూర్చిందన్నారు. అధ్యాపకులందరూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఆధునాతన వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిట్స్‌డబ్ల్యూ స్టాఫ్ క్లబ్ అధ్యక్షులు ప్రొఫెసర్ పి.నిరంజన్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ పీయస్ యస్ మూర్తి, ట్రెజరర్ డాక్టర్ ఎం.రణదీర్‌కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, కిట్స్‌డబ్ల్యూ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డి.ప్రభాకారాచారి, వివిధవిభాగాల డీన్‌లు, వివిధ విభాగాల విభాగాధపతులు,150 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం సిగ్గుచేటు
సీపీఎం నాయకులు మంద సుచేందర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం సిగ్గు చేటని సీపీఎం నాయకులు మంద సుచేందర్ విమర్శించారు. మండలంలోని గుడిసే వాసులు ఆయా కాలనీలలో ప్రధాని మోడీ పర్యటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ రాష్ట్ర విభజన సమయం లో అనేక హామీలు ఇచ్చి అమలు చెయ్యలేదని విమర్శించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి బొగ్గు గనుల వేలం, ఎన్‌టీపీసీ విద్యుత్ కేంద్రంను, హార్టికల్చర్ యూనివర్సిటీలను ఒక్కొక్కటి ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్ట బెట్టెందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. అలాగే కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే ఎత్తడం లేదన్నారు. ఇలాంటి నిరంకుశ కేంద్ర ప్రభుత్వంవల్ల పేద మధ్య తరగతి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కావున మళ్ళీ బీజేపీ అధికారంలోకి రావడం వలన ప్రజలకు ఎనలేని నష్టాలు జరుగుతాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పేదల గురించి అలోచించి ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఈర్ల సురేందర్, ముక్కెర శ్రీధర్, గోల్కొండ శివ,నాంపల్లి మౌనిక, ఎండీ.అనిఫా, అజీమా, లోకిని శ్రీను, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, కిరణ్, ఎల్కటి మౌనిక, మొగిలి, లత రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన సీపీ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఐనవోలు మండలం పున్నేలు ప్రభుత్వ పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని శనివారం వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్ అకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పోలీసు సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షల్లో ఇబ్బందులు తలెత్తకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని అక్కడి పరీక్షా కేంద్రం నిర్వాహకులను సీపీ అడిగి తెలుసుకున్నారు. పరీక్షాకేంద్రాల్లో పోలీసులతో పాటు ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. పదవతరగతి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తున్న నిర్వహిస్తున్న సిబ్బంది, పరీక్షా కేంద్రం నిర్వాహకులు, ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండి విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీ వెంట ట్రైనీ ఐపిఎస్ అంకిత్‌కుమార్, ఐనవోలు ఎస్ఐ గుగులోతు వెంకన్న, ఎంపీడీఓ వెంకటరమణ, పరీక్షకేంద్రం సూపరింటెండెంట్ ఉన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆదివారం(నేడు) దామెర మండలంలోని ఏఎన్ఆర్ గార్డెన్‌లో జరిగే బిఆర్ ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆత్మకూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయా లని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే శనివారం మండలంలోని అగ్రంపహాడ్, చౌళ్లపల్లి, తిరుమలగిరి గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీపీ మార్క సుమలతరజినీకర్ పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశాల్లో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర నాయకులు బొమ్మగాని భాగ్య రవి, అగ్రంపహాడ్ సర్పంచ్ మాదాసి అన్నపూర్ణరాజు, తిరుమలగిరి సర్పంచ్ రంపీస మనోహర్, మోరె మహేందర్, శీలం సాంబయ్య, బూర సాంబయ్య, గట్టు వేణు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఓపీ గుప్తా జయంతి వేడుకలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎస్ఎఫ్‌టీయూ బీఎస్ఎన్ఎల్ఈ యూనియన్ లీడర్ ఓపి గుప్తా 101వ జయంతి ఉత్సవాల్ని బీఎస్ఎన్ఎల్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సీనియర్ లీడర్ నేదునూరి రాజమౌళి ముఖ్యఅతిథిగా హాజరైగుప్తా చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించి మా ట్లాడారు. జియో అధిపతికి మొత్తం కేటాయించి బిఎస్ఎన్ఎల్‌ను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. గుప్తా లాంటి నాయకులు ఎస్ఎఫ్‌టీయూకు గర్వకార ణంగా పనిచేశారని వారిసేవలను కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కార్మిక చట్టాల్ని అమలుపరచు కోవాలన్న మహత్తరమైన కార్మిక ఐక్య ఉద్యమాలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రమౌళి, రవి, వెంకటేష్, బందెల తి రుపతి, కొత్తగట్టు శ్యాము, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి వివోఏల సమ్మె నోటీసు అందజేత



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ జిల్లా వివోఏ యూనియన్‌నాయకులుఎమ్మెల్యే డి.శ్రీధర్ బాబుకు శనివారం మంథనిలో సమ్మెనోటీసు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు సజన్ మాట్లాడుతూ రూ.3900లతో చాలీచాలని వేతనాలతో బ్రతుకుతున్నామని ప్రభుత్వం నుండి 26 వేల వేతనం మంజూరు చేయాలని, అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగులుగా గుర్తించాలని, రూ.10 లక్షల సాధారణ బీమా అందించాలని కోరుతూ సమ్మె నోటీసు అందించడం జరిగింది. వివోఏల డిమాండ్లు నెరవేరేవరకు సమ్మె ఏప్రిల్ 6 నుండి 16 వరకు నిర్వహిస్తామని ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోతే 17 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలపడం జరిగింది. జిల్లా ఐకెపి వివో ఎ యూనియన్ ప్రతినిధులు సృజన్, అవినాష్, లక్ష్మినారాయణ, మల్లయ్య, రోజా రజిత తదితరులులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని బొమ్మపూర్ గ్రామానికి చెందిన కోడెల కిరణ్(19) క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినసంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కిరణ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తిచెంది శనివారం ఉదయం 11 గంటలకు పురుగుల మందుతాగడంతో మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం మరో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఉదయం 12 గంటలకు మృతిచెందాడు. కిరణ్ తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై భవాని సేన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కరెంట్ షాక్‌తో మహిళ మృతి

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని ద్వారక పేటకు చెందిన సల్పాల సంధ్య (34) మహిళ కరెంట్ షాక్‌తో మృతిచెందారు. పోలీ సులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు సంధ్య స్నానం చేసి అరుగు మీద ఉన్న ఇనుప తీగ దం డం మీద టవల్ ఆరేస్తున్న క్రమంలో ఆ తీగకు విద్యుత్ ప్రసంరించి కింద పడిపోవడం జరిగింది. వెంటనే సంధ్య భర్త రమేష్ మెరుగైన వైద్యం కొరకు చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై చల్ల రాజు తెలిపారు. మృతురాలికి కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం మతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకో వాలని గ్రామ ప్రజలు కోరారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం మండలంలోని దిండు రవి రెండు రోజుల క్రితం కాలు విరగగా శనివారం హాస్పిటల్ వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. శంకరాం పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ చేయి విరగగా వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మహాదేవపూర్ మండలంలోని బెగ్లూరు గ్రామానికి చెందిన పోలు శంకర్ చేయి విరిగి నిన్న రాత్రి ఆపరేషన్ జరగగా వారికి ధైర్యం చెప్పి పరామర్శించడంజరిగింది. కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామానికి చెందిన సువర్ణ అనారోగ్యంతో బాధపడుతుండగా హాస్పిటల్ వెళ్లి పరామర్శించి, ఆర్థిక సహాయం అందించడం జరిగింది. పలిమెల మండలంలోని లెంకలగడ్డ గ్రామానికి చెందిన అంకు శ్రీనివాస్ గారి భార్య శారద గారికి శస్త్ర చికిత్స జరగగా, వారికి మనోధైర్యాన్ని ఇచ్చి ధైర్యం చెప్పి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు.


యేసు క్రీస్తు సర్వ మానవాళికి మార్గదర్శకం



నవతెలంగాణ-నర్సంపేట

యేసు క్రీస్తు సర్వ మానవాళికి మార్గదర్శకమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం యూనైటెడ్ క్రిష్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో చేపట్టిన 'రన్ ఫర్ జీసస్ 'ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. క్రీస్తు జననం, మరణం చారిత్రక సత్యమని , ఆయన బోధనలు సర్వ మానవాళికి ఆచనీయన్నారు. సీఎం కేసీఆర్ క్రైస్తవుల విస్వాసాలు, సాంప్రదాయాలను అత్యంత గౌరవాన్ని ఇస్తున్నారని తెలిపారు. నర్సంపేటలో రూ.కోటి నిధులతో క్రిష్టియన్ భవన్ మంజూరు చేయిస్తా నన్నారు. క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, కౌన్సిలర్‌లు బోనాల ఇందిరా వివిధ చర్చి పాస్టర్‌లు జార్జి, రూబెన్, ఆదాం బెన్నీ, మిల్టన్, సహెూదర్ బోడ రవి కుమార్, క్రైస్తవుల ప్రతినిధులు ఎంఎస్.ప్రభాకర్, కోట డేవిడ్, గాదె ఇస్సాక్, గొర్రె శ్రీకాంత్,మారంపెల్లి అశోక్, తడుగుల విజయ్, కొమ్ముక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

'బలగం' సినిమాతో కన్నీరు పెడుతున్న పల్లెలు



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ పల్లెల సాంప్రదాయం, కుటుంబాల బంధుత్వం పై వచ్చిన 'బలగం' సినిమాను చూస్తూ తమ బంధువులను, ఆత్మీ యులను, చనిపోయిన పెద్దలను తలుచుకొని పల్లెల ప్రజలు కన్నీరు పెడుతున్నారు. శుక్రవారం రాత్రి పెద్దాపూర్ గ్రామంలో సర్పంచ్ సావురే కమల రాజేశ్వర్‌రావు,మొదటగా ఇటీవల ఆత్మకూర్ మండల కేంద్రంలో సర్పంచ్ ల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు, తిరుమలగిరి లో మనోహర్ తమ సొంత ఖర్చులతో బలగం సినిమా ప్రదర్శన చేయించారు.ఈ సినిమా ప్రదర్శనకి ఊరు.. ఊరంతా ఒకే ఒక్క దగ్గరికి చేరి తిలకించారు. బలగం సినిమాతో ఊరి జనమంతా ఒకే దగ్గరికి చేరి సినిమా చూడడం, అందుకు సర్పంచ్‌లు వ్యయప్రయాసలకు ఓర్చి ప్రత్యేక ఏర్పాట్లు చేయ డంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అక్కడికి వచ్చిన గ్రామ ప్రజలతో సర్పంచ్ కమల రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రేమానురాగాలు, బంధు బలగం గురించి ఉపన్యసించారు. తల్లిదండ్రుల మనసును నొప్పించ వద్దని అందరూ కలిసి ఉంటేనే వారి ఆత్మ తృప్తిగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోవిందరాజుల స్వామి రథయాత్ర
వరంగల్ పురవీధుల గుండా వెళ్తున్న స్వామికి భక్తుల నీరాజనం



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ నగరంలో ప్రసిద్ధిగాంచిన గోవిందరాజస్వామి రథయాత్ర అత్యంత వైభవంగా భక్తుల నీరాజనలా మధ్య అంగరంగ వైభవంగా కొనసాగుతోంది రథోత్సవంలో భాగంగా మూడవరోజు గోవిందరాజుల స్వామి రథం సత్య హాస్పి టల్ మీదుగా గిర్మాజీపేట బొడ్రాయి వీధుల గుండా శివాలయం కు చేరుకు తుంది. ఈ సందర్భంగా డప్పు, వాయిద్యాలతో, కోలాటాల తో ,కళాకారుల నృ త్యాల తో అంగరంగ వైభవంగా రథయాత్ర కొనసాగుతూ పురవీధుల గుండా రథోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ముదిరాజుల ఆధ్వర్యంలో చింతకుల సునీల్, చింతాకుల అనిల్ కుమార్ లు పర్యవేక్షణలో కొనసాగిన రథయా ఆద్యం తం ఆకట్టుకుంది .దారిపొడిగున భక్తులు స్వామివారిని దర్శించుకుని కొబ్బరి కాయలు కొట్టుతు భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ పూర్వకాలంలో నగరం మొత్తం ప్లేగు వ్యాధితో బాధపడుతున్నప్పుడు దిక్కుతోచని స్థితిలో ప్రజలు నగరాన్ని విడిచి వలస పోతున్న క్రమంలో అప్పటి గోవిందరాజస్వామి అయ్యగార్లు స్వామివారికి అభిషేకించిన నీటిని పురవీధుల గుండా చల్లి రథయాత్రను చేపట్టడం జరిగిందని దాంతో ఆ వ్యాధి నుండి విముక్తులై ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నట్లుగా చరిత్ర చెబుతుందని అన్నారు.ఈ యాత్రలో గోవిందరాజుల స్వామి పురోహితులు వర యోగుల శ్రీనివాసస్వామి, ముదిరాజ్ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

108లో ప్రసవం - తల్లీ, బిడ్డ క్షేమం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

108 వాహనంలో మహిళ ప్రసవించిన ఘటన శనివారం మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారంమండలంలోని పెద్ద మంగ్యా తండాకు చెందిన ఆంగోతు అంజలికి శనివారం ఉదయం ప్రసవ నొప్పులు అధికమయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే 108కు సమాచారం అందించారు. తండాకు సిబ్బంది వెళ్లి మహిళను వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా నొప్పులు అధికమయ్యాయి. 108 ఈఎంటీ ఉదయ్, పైలట్ రమేష్ వాహనాన్ని మార్గం మధ్యలో ఆపి ప్రసవం చేశారు. ఆ మహిళ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డను స్థానిక ఆసుపత్రికి తరలించారు. వాహనంలో ప్రసవం చేసి తల్లి బిడ్డను కాపాడిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని గుర్తూరు కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని శనివారం గుర్తురు గ్రామంలోని బస్సు షెల్టర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిత్యం పనిచేస్తుందన్నారు.చలివేంద్రాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా సమ్మిగౌడ్ ఫౌండేషన్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని బడి తండా వాస్తవ్యులు రోజు కూలి చేసుకొని జీవనంసాగించే పేద కుటుంబానికి చెందిన భూక్యా అమ్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ ఎల్లవేళలా అండగా ఉంటానని వారికీ 50 కేజీల బియ్యం అందించారు. ఈకార్యక్రమంలో సమ్మిగౌడ్‌తో పాటు రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామెరకొండ ప్రవీణ్, బానోత్ బాలు నాయక్, సామల నర్సయ్య పురుషోత్తం, మంద సాయిబాబా, సోమరాపు మదర్, ఎర్రంశెట్టి అశోక్, గాదెగోని వీరన్న, కంటిపూడి అరుణ్, బిర్రు యుగేందర్, షాగంటి రాము, గొట్టం శుభాష్, నాగెల్లి దాసు,తండా వాసులు బానోత్ మోహన్, బానోత్ దేవేందర్, గుగులోత్ కళ్యాణ్, భూక్యాబిచ్చు, మాలోత్ రాందాస్ భూక్యా దుష్యాన్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మిగౌడ్ సేవలు అభినందనీయం...



కేసముద్రం మండల కేంద్రంలోని బడి తండా వాస్తవ్యులు నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన గుగులోత్ మంజ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్యగౌడ్ వారి మనమళ్ళను పరామర్శించి వారికీ ఎల్లవేళలా అండగాఉంటానని క్వింటా బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్‌తో పాటు రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దమరకొండ ప్రవీణ్,బానోత్ బాలునాయక్, సామల నర్సయ్య పురుషోత్తం, మంద సాయిబాబా, సోమరాపు మదర్, ఎర్రంశెట్టి అశోక్, గాదెగోని వీరన్న,కంటిపూడి అరుణ్,బిర్రు యుగేందర్, షాగంటి రాము, గొట్టం శుభాష్, నాగెల్లి దాసు,తండా వాసులు బానోత్ మోహన్, బానోత్ దేవేందర్, గుగులోత్ కళ్యాణ్, భూక్యా బిచ్చు, మాలోత్ రాందాస్ భూక్యా దుష్యాన్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం కేసముద్రం మండలాధ్యక్షులుగా ఏలియా



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ అంబేద్కర్ సంఘం కేసముద్రం మండల కమిటీ సమావేశం కేసముద్రం మండల కేంద్రంలో స్థానిక ఆర్ అండ్ బీ అవరణంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు వేల్పుగొండ ఏలియా ఆధ్వర్యంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల నాయకులు ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో కన్వీనర్లు సోమవారపు మదర్, మంద సాయి బాబా,బిరు వెంకన్న లసమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఏల్పుగొండ ఏలియా, ఉప అధ్యక్షులు బానోత్ బాలునాయక్, సుంచు సూరయ్య ,మిట్ట గడుపుల మహేందర్, ప్రధాన కార్యదర్శి పందుల సారయ్య, కోశాధికారి బిర్రు వెంకన్న, సహాయ కార్యదర్శి పందుల అనిల్, మేకల కొండల్ పానుగంటి సుధాకర్ ప్రచార కార్యదర్శి కుర్ర సుధాకర్ కటుకూరి ప్రేమ్ గౌరవ అధ్యక్షులు జలంధర్, అన్నేపాక వెంకన్న, వేల్పుల రాజు, మిట్ట గడుపుల బిక్షం, ఇట్టి కమిటీలో వేల్పుగొండ ఏలియా మాట్లాడుతూ నూతన సచివాలయానికి అలాగే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పాలం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు మండలం నుండి అంబేద్కర్ వాదులు తరలి రావాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు

సామాజిక న్యాయ వేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పూర్ణిమ



నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన మడే పూర్ణిమ(ఎట్టి పుల్లక్క) ను సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు యేశబోయిన సాంబయ్య యాదవ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పూర్ణిమ ఉన్నత విద్యా వంతురాలు, దళిత బహుజన విద్యావంతుల వేదిక లోను, ఆదివాసీ మహిళా రాష్ట్ర కమిటీలోను పని చేసిన అనుభవం వుంది. పూర్ణిమ తండ్రి ఎట్టి వెంకట నరసయ్య గతంలో చాలా సంవత్సరాలు సర్పంచ్‌గా రాజకీయాలు చేశారు. పూర్ణిమది రాజకీయ నేపథ్యం గల ఆదివాసి కుటుంబం. ఈ సందర్భంలో రాజకీయాల పట్ల ఆసక్తిని ఎక్కువగా కనబరిచి, గ్రామాల్లోని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా స్పందించే వారు. రాజకీయ నేపథ్యం కలిగిన పూర్ణిమ సేవలు సమాజానికి అవసరం అని భావించిన రాష్ట్ర అధ్యక్షులు పూర్ణిమను సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నియమించారు. మడి పూర్ణిమ (పుల్లక్క) సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైనందుకు వివిధ ఆదివాసి సంఘాలు, తుడుం దెబ్బ సంఘాలు, మహిళా సంఘాలు, గిరిజన సంఘాలు హర్షం వ్యక్తం చేశారు.

నోపా ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం వితరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన పగిడిపాల బిక్షమయ్య హఠాన్మరణం చెందారు. ఆ కుటుంబానికి అండగా నిలుద్దామని నోపా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్ అన్నారు. ఉయ్యాలవాడలో జిల్లా కమిటీతో కలిసి ఆకుటుంబాన్ని పరామర్శించి, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, ధైర్యాన్ని కల్పించారు. అనంతరం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కుటుంబంలోని ఆరుగురు మహిళలకు పెద్దదిక్కుని కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని, ఆ కుటుంబానికి ప్రభుత్వం, నాయి బ్రాహ్మణ సమాజం, వివిధ స్వచ్ఛంద సంస్థలు, బాసటగా నిలవాలని కోరారు. భవిష్యత్‌లో నోపా ఆకుటుంబానికి అండగా ఉంటుందన్నారు.ఇప్పటికే ఆకుటుంబానికి అండగా నిలుస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి దయానంద్, కోశాధికారి జంపాల యాకయ్య, ప్రచాకార్యదర్శి ఆగుర్తి సురేష్,కార్యదర్శి తక్కేళ్ల పల్లి వీరభద్రం,డోర్నకల్ బాధ్యులు పగిడిపాల వెంకటేశ్వర్లు, అవుదుర్తి మల్లికార్జున్, చిత్తలూరి వీరభద్రం, నోపా కల్చరల్ విభాగం నుండి పగిడిపాల వెంకట్రావ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో 'బలగం' ఫ్రీ షో ప్రదర్శనలు

నవతెలంగాణ-దంతాలపల్లి

బలగం సినిమా పట్టణాల నుంచి పల్లెలకు పాకింది. బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ సాగిన బలగం మూవీ సిరి ఇండస్ట్రీలో ఓ ప్రభంజనం. బుర్రకథ, ఒగ్గు కథ, బాగా సాగిన ఇందులోని పాటలు ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టిస్తున్నాయి. తోడుగా మాతో నుండి నీడగా మాతో నడిచి... నువ్వెక్కడ వెళ్లి నావు కొమురయ్య... నీ జ్ఞాపకాలు మరువ మయ్య కొమరయ్య... అనే పాటతో సినిమా చూస్తు న్న ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించాడు. దర్శకుడు వేణు చూసిన ప్రతి ఒక్కరు తమ బంధాలు అనుబంధాలను గుర్తు చేసుకుంటున్నారు. తమ కుటుంబ సభ్యులందరితో కలిసి బలగం మూవీ చూసి థియేటర్ ముందు ఫోటోలు దిగి తమ సంతోషాన్ని వ్యక్తం పరుస్తున్నారు. మూవీ చూసిన తర్వాత దూరమైన బంధాలు దగ్గరైన ఘటనలు ఉన్నాయి. టెలివిజన్ లేని కాలంలో గ్రామాల్లో తెల్లని గుడ్డ ఏర్పాటు చేసి ప్రొజెక్టర్ సహాయంతో సినిమాలు చూపించే వారు తిరిగి ఇన్నాళ్లకు మళ్ళీ పాతరోజులుగుర్తు చేస్తూ బలగం మూవీని ఊరురా ప్రదర్శిస్తున్నారు. 30ఏళ్ల తర్వాత ఇన్నాళ్లకు గ్రామంలోని యువత బలగం మూవీని గ్రామస్తులందరికీ చూపిస్తూ బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తున్నారు. సినిమాలోని పాటలు సన్నివేశాలు నిజ జీవితానికి దగ్గరగా ఉండే విధంగా దర్శకుడు వేణు తెరకెక్కించిన విధానం అద్భుతం.



కారుపోతుల అనిల్ గౌడ్, కుమ్మరి కుంట్ల



కొన్నేండ్ల తర్వాత ఒక మంచి సినిమా చూశాను. ప్రస్తుత సినిమాలు ఫ్యామిలీతో కలిసి వెళ్లి చూడలేకుండా ఉంటున్నాయి. దర్శకుడు వేణు అశ్లీలతకు తావు లేకుండా నిజ జీవితానికి దగ్గరగా పాత్రలను మళ్ళి బుర్రకథ, ఒగ్గు కథ, లాగా సులభంగా పాటలు అర్థమయ్యే రీతిలో సినిమాను తెరకెక్కించిన విధానం అద్భుతం. బలగం సినిమా కుటుంబ సభ్యులతో కలిసి చూస్తే దూరమైన బంధాలు అనుబంధాలు దగ్గరవుతున్నాయి. మొదటి సినిమాతోనే దర్శకుడు వేణు టాలీవుడ్ల ఓ ప్రభంజనాన్ని సృష్టించాడు.

మా నాన్న గుర్తుకు వచ్చి గ్రామస్తులందరికీ బలగం మూవీ చూపించాను : చిల్ల మధు



మేము చిన్నతనంలో ఉన్నప్పుడు గ్రామాల్లో తెల్లని గుడ్డ కట్టి సినిమాలను ప్రదర్శించి చూపించేవారు. రోజురోజుకు ఆధునిక టెక్నాలజీ పెరిగి గ్రామాల్లో సినిమాల ప్రదర్శనలు కనుమరుగయ్యాయి. మళ్లీఇన్నాళ్లకు బలగం మూవీని గ్రామాల్లో ఉచితంగా ప్రదర్శిస్తున్నారు. బలగం మూవీ చూసిన తర్వాత చనిపోయిన మా నాన్న గుర్తుకు వచ్చి మా గ్రామంలో బలగం మూవీ గ్రామస్తులందరికీ ప్రదర్శించ చేసి ఉచితంగా చూపించాను.

గ్రామ ప్రజలకు బలగం సినిమా చూపించిన సర్పంచ్ నీలం యాకయ్య





కేసముద్రం రూరల్ : కోమటిపల్లి గ్రామంలో బలగం సినిమా 7వ తారీకు శుక్రవారం రాత్రి గ్రామ ప్రజలకు బలగం సినిమా చూడాలని గ్రామ సర్పంచ్ నీలం యాకయ్య ప్రజలకు పిలుపునిస్తూ, సమాజానికి మంచి జరిగేలా ఉన్నటువంటి సినిమా అని కుటుంబ సమేతంగా చూడవలసిన సినిమా, తెలంగాణ యాస భాషతో కూడినటువంటి సినిమాను వీక్షించాలని సర్పంచ్ తన సొంత ఖర్చులతో గ్రామంలో ప్రతీ ఒక్కరు కుటుంబ సమేతంగా వచ్చి చూడవలసినదిగా కోరగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున చేరుకొని సినిమాను వీక్షించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా కార్యక్రమానికి సహకరించినటువంటి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ నీలం యాకయ్య మాట్లాడుతూ ఈ యొక్క బలగం సినిమా తెలంగాణ యాస భాషతో కూడిన టువంటి దని కుటుంబాలలో ఉన్నటువంటి ప్రేమానురాగాలు మర్యాదతో కూడుకున్నటువంటి బంధు మిత్రుల అనురాగాలు ఆప్యాయతలతో కూడిన మంచి పద్ధతులు ఉన్నాయని సినిమాను చూసిన ప్రతి వారు సమాజానికి మంచి సమాచారం గా భావించవలసి ఉన్నదని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు సబ్బండ జాతి వర్గాల ప్రజలు, యువత, మహిళా సంఘాల వారు చిన్నలు పెద్దలు పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా సినిమాను వీక్షించారు.

డీసీసీ కొమ్మూరికి లాంఛనమే... కాంగ్రెస్‌లో ఆసక్తికర చర్చ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మాజీ శాసన సభ్యులు, టిపిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇక లాంఛనమేనని ప్రచారం జరుగుతోంది. జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఇదే విషయమై కొన్ని రోజులుగా ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఇక్కడి పార్టీలో ఆ పదవికి ఆయనతో పోటీకి వచ్చే నాయకులెవరు కనుచూపు మేరలో కనిపించనందున కార్యకర్తలు ఈ విధంగా అభిప్రాయాలను పంచుకుంటున్నారు. రాజకీయంగా 20 ఏళ్ళకు పైగా అనుభవం ఉండడం, నియోజకవర్గంలో మంచి పుట్టు ఉన్నందున, తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, స్థానిక ఎంపి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ఆశీస్సులు పుష్కలంగా ఉండడంతో కొమ్మూరికే పట్టం కట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తుంది. గతంలో జిల్లా కాంగ్రెస్ పార్టీలో కొంత వర్గపోరు ఉన్నప్పటికీ ప్రస్తుతం అలాంటి ఆ పరిస్థితి మారిపోయినట్లుగా కనిపిస్తోంది. ఇంతకు ముందు టిపిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలు ముగుర్గు మూడు వర్గాలుగా రాజకీయాలు నడిపించే వారు. కార్యకర్తలు, నాయకులు కూడా మూడు వర్గాలుగా ఏర్పడి వేరు వేరు మండల, పట్టణ కమిటీలతో కార్యక్రమాలు నిర్వహించే వారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి స్వచ్ఛంధంగా పయణమై వెళ్ళిపోయారు. ఆయన వర్గంగా పేరున్న నాయకులు, కార్యకర్తలు కొమ్మూరి వైపు బాటపట్టారు.

తన పని తాను చేసుకుపోతున్న కొమ్మూరి...

డిసిసి అధ్యక్ష పదవి ఎప్పుడైనా వస్తుందనే ఉద్దేశంతో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియోజకవర్గంలో తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ద్వితీయశ్రేణి నాయకులను కలుసుకుంటూ గ్రామాల్లో పర్యటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఆయన హాత్ సే హాత్ పేరిట జనగామ నియోజకవర్గంలో ఇంటింటికి తిరుగుతూ గడపగడపకు మొక్కుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రణాళికలను వివరిస్తూ, పార్టీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గమంతా ఒక విడుత చుట్టు చుట్టి వచ్చారు. జనగామ పట్టణంలో కూడా పేద, బడుగ, బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉండే ధర్మకంచ, అంబేడ్కర్‌నగర్, సంజయ్‌నగర్, గుండ్లగడ్డ తదితర ప్రాంతాల్లో హాత్ సే హాత్ పాద యాత్రను నిర్వహించిన విషయం తెలిసిందే.

పాత పరిచయాలతో...

జనగామ నియోజకవర్గంలోని జనగామ పట్టణం మినహా మిగతా ప్రాంతమంతా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి పాతదే కావడం గమనార్హం. 2009లో నియోజకవర్గాల పునర్విభజన చేసినప్పుడు చేర్యాల నియోజకవర్గంలోని మండలాలను కలుపుకొని జనగామ నియోజకవర్గం ఏర్పడింది. అంతకు ముందు చేర్యాల నియోజకవర్గం నుండి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి 2004 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో, 2008 జరిగిన ఉపఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికైన విషయం గమనార్హం. అంతే కాకుండా టిఆర్ఎస్ ఆవిర్భావ సమయంలో 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన నర్మెట జెడ్పీటిసిగా ఎన్నికయ్యారు.మద్దూరు మండలంలోని నర్సాయపల్లి ఆయన స్వస్థలం. చేర్యాల, మద్దూరు, నర్మెట, బచ్చన్నపేట, కొమురవెళ్ళి, ధూళ్మిట్ట, తరిగొప్పుల మండలాలు ఆయనకు సుపరిచితం. కొమువెళ్ళి, ధూళ్మిట్ట, తరిగొప్పుల ఇటీవల కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఆయనకు అనుచర వర్గం, బంధుగణం, మిత్ర బృందం మెండుగానే ఉండడంతో ఆయా ప్రాంతాలపై రాజకీయంగా పూర్తి పట్టు ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. ఏది ఏమైనా డిసిసి పదవి విషయంలో అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా భావించి వచ్చే శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తన వ్యూహాలతో, తనఅనుచరులతో ముందుకు సాగుతున్నారని కార్యకర్తలు, నాయకులు భావిస్తున్నారు.

ఎండాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలు : వైద్యాధికారి ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-చిన్నగూడూరు

ఎండాకాలం ప్రారంభ దశలోనే ఎండలు రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఎండాకాలంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఉగ్గంపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు తమ పనులను ఉదయం 12 గంటల లోపే పూర్తి చేసుకోవాలి. ఉష్ణోగ్రతలు పెరగడంతో ఉక్కపోతతో చిన్నపిల్లలకు విరోచనాలు, చెమటకాయ, జ్వరం సంభవించే అవకాశాలు ఉన్నాయి. ఇంటి వాతావరణాన్ని చల్లగా ఉండేవిధంగా చూసుకోవాలి. సాధారణ కాలంలో కంటే రెండింతలు అధికంగా నీళు తీసుకోవాలన్నారు. అలాగే కీరదోష, క్యారెట్, బీట్రూట్ పచ్చి కూరగాయ లాంటివి తీసుకోవాలి. అదేవిధంగా పోషకాలు ఉండే పుచ్చకాయ, ద్రాక్ష, కర్బూజా లాంటి పండ్ల రసాలను కూడా ఎక్కువగా తీసుకోవాలి. మధ్య మధ్యలో చల్లని మజ్జిగ, కొబ్బరి నీరు తాగడం మరింత శ్రేష్టం అని తెలిపారు.

వడదెబ్బ లక్షణాలు...

వడదెబ్బకు గురైన వారికి శరీరంలో నీటి శాతం లోపించి బాడీ డీహైడ్రేట్ అవుతుంది. శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతుంది. దీని వల్ల రక్తనాళాలు కాలయం, మూత్ర పిండాలు దెబ్బతింటాయి. వంట్లోనీ లవణాలు చెమట రూపంలో పోవడంతో మనిషి నీరసించి పోతాడు. జ్వరం, వాంతులు, విరోచనాలు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మతి కోల్పోవడం, కోమాలోకి వెళ్లడం వంటి లక్షణాలు ఉంటాయి.

ప్రథమ చికిత్స...

వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడలోకి తీసుకెళ్లాలి. బట్టలను వదిలి చేసి 25 నుండి 30 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉన్న నీటితో శరీరాన్ని తుడువాలి. దీనివల్ల శరీరంపై ఉండే రక్తనాళాలు కుచించుపోకుండా ఉంటాయి. శరీర ఉష్ణోగ్రత తగ్గేలా చూడాలి. గజ్జల, చంకల మెడపై ఐస్ ప్యాక్‌లు పెట్టాలి. వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక వైద్యశాల, ఆస్పత్రికీ తీసుకెళ్లి సకాలంలో చికిత్స అందించాలి.

పాటించాల్సిన జాగ్రత్తలు...

ప్రధానంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో తిరుగకపోవడం మంచిది. ఏదైనా పనిమీద బయటకు వెళ్లాల్సి వస్తే తలకు, ముఖానికి ఎండ తగలకుండా జాగ్రత్తపడాలి. టోపీ, గొడుగు, తలపాక ధరించాలి. ప్రతిరోజు 5 లీటర్లకు తక్కువ కాకుండా నీళ్లు తాగాలి. నీరసంగా అనిపిస్తే ఓఆర్ఎస్, గ్లూకోస్ కలిపిన నీటిని తీసుకోవాలి.ఆహారంలో ఎక్కువ ద్రవ పదార్థాలు ఉండేలా తీసుకోవాలి. కొబ్బరినీళ్లు, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి. యోగ నడకకు ప్రాధాన్యత ఇవ్వాలి. వదులుగా ఉన్న కాటన్ దుస్తులనే వాడాలి.

చేయకూడనివి...

కారం, మసాలాలు వాటికి దూరంగా ఉండాలి. వేపుడు పదార్థాలు తినడం మానేయాలి. కాఫీ ఫాస్ట్ ఫుడ్, ఆల్కహాల్ తాగడం తగ్గించాలి లేదా మానేయాలి.

రాజ్యాంగ నిర్మాతను అవమానపర్చండంపై భగ్గుమన్న దళిత సంఘాలు

గిరిజన ఉపాధ్యాయుని ప్రకటనతో పోలీసులకు ఫిర్యాదు - మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘాల ధర్నా రాస్తారోకో



నవతెలంగాణ-మంగపేట

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సెంటర్‌లో ఏర్పాటుకు సమాయత్తమవుతున్న దశలో మన్యసీమ పరిరక్షణ సమితి(డోలుదెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొప్ప వీరయ్య విగ్రహ ఏర్పాటుకు అధికారులిచ్చిన పర్మిషన్‌ను ప్రశ్నిస్తూ గిరిజనేతరుడైన అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఎలా పర్మీషన్ ఇస్తారంటూ శుక్రవారం పత్రికలకిచ్చిన ప్రకటనపై అంబేద్కర్ యువజన సంఘాలు శనివారం భగ్గుమన్నాయి. వందలాదిగా చేరుకున్న మండలంలోని దళిత సంఘాలు తొలుత అంబేద్కర్ భవన్‌లో సమావేశమై గొప్ప వీరయ్య ఆయన అనుచరులు పూనెం రాములు, ఈసం రాజు, నల్లెబోయిన లక్ష్మణ్ రావులపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత దేశం గర్వంచ దగ్గ రాజ్యాంగ నిర్మాత, మహానాయకున్ని గిరిజనేతరుడుగా వర్ణిస్తూ విగ్రహ ఏర్పాటును వ్యతిరేకించి అవమానపర్చారని వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, దేశద్రోహం కేసులు నమోదు చేయాలంటూ పోలీసులకు పిర్యాదు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. అనంతరం దళిత సంఘాల నాయకులు బసారికారి హరికృష్ణ, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, పరికి శ్రీనివాస్, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, చిట్టిమల్ల సమ్మయ్య ఎంపెల్లి వీరస్వామి, రాజమల్ల సుకుమార్, నిమ్మగడ్డ ప్రవీన్ కుమార్, గుగ్గిల్ల సురేష్ తదితరులు మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయుగా ఉన్న గొప్ప వీరయ్య అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే రిజర్వేషన్‌లో ఉపాధ్యాయుడుగా ఉద్యోగం పొందారని అలాంటి వ్యక్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని వ్యతిరేకించడంతో పాటు అందరివాడైన అంబేద్కర్‌ను గిరిజనేతరుడుగా వర్ణించి అవమానపర్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో అమలులోలేని 1/59, 1/70, పెసా చట్టాలను అడ్డుపెట్టుకోని అక్రమాలకు పాల్పడుతూ ఇంటి నిర్మాణాలు చేసుకుంటున్నగిరిజనేతరులకు గిరిజన చట్టాల పేరుతో లాయర్ నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ వారి నుండి లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నాడని ఆరోపించారు. గొప్ప వీరయ్య చేస్తున్న అక్రమాలను అంబేద్కర్ యువజన సంఘాలు, ప్రజాసంఘాలు ఆదారాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఆయనపై ఆయన అనుచరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా ఉన్న గొప్ప వీరయ్య ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భూ సెటిల్మెంట్లు, అక్రమ వసూళ్లు, ఇసుక అక్రమ దందాలకు పాల్పడుతూ విధులకు హాజరు కాకుండా ప్రభుత్వం నుండి వేలాది రూపాయల జీతం తీసుకుంటున్నాడని ఆయనను వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఆయనపై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, తహసీల్దార్, ఎస్పైలకు ఫిర్యాదు చేనున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పూల నరేష్, బండ జగన్మోహన్ రెడ్డి, ధీగొండ కాంతారావు, మూగల రమేష్, జనగం భానుచందర్, బోడ శ్రీనివాస్, బోడ రామచంద్రు, గంగెర్ల రాజారత్నం, కర్రి శాంబాబు, అంబేద్కర్ యువజన సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-తొర్రూరు

మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర బ్యూరో చైర్మన్ భాస్కర్, జిల్లా అధ్యక్షులు లింగయ్య అన్నారు. శనివారం జాతీయ మాల మహానాడు డివిజన్ మీటింగు అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 11వ తారీఖున నెల్లికుదురు మండల కేంద్రంలో మాలల ఆత్మ గౌరవ సమ్మేళనం కార్యక్రమం చేపట్టడం జరిగిందిని ఈ సమావేశానికి మాలలు తరలి రావాలని కోరారు. రాష్ట్ర రాజధానిలో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల ఎత్తుగల విగ్రహాన్ని ఆవిష్కరించడంపట్ల సంఘం హర్షం వ్యక్తం చేశారు.ఈసమావేశంలో జిల్లా ప్రచార కార్యదర్శి చెదల యాకాంతం, రాష్ట్ర నాయకులు అనపర్తి వీరన్న, నాయకులు యనమల అంజయ్య, గొడిశాల నవీన్, యనమాల రాకేష్, చిట్టి మల్ల వెంకన్న, నూనె ప్రవీణ్, ఎన్నమల్ల బన్నీ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో రంజాన్ పర్వదినం పురస్కరించుకొని శనివారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి అందించారు. ఈ సందర్భంగా వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువు ఇనయత్ రసూల్ ,ముస్లిం సోదరులు మహమ్మద్ ఖలీల్ పాషా, షబ్బీర్, మహమ్మద్ జాకీర్, మహమ్మద్ షఫీ, గౌస్ పాషా, రబ్బానీ, మహమ్మద్ ఖాజా, రబ్బానీ, యాకూబ్ పాషా, గనిమియా,రహీమ్ పాషా, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్‌లో గులాబీ జెండా ఎగురవేస్తాం



నవతెలంగాణ-మరిపెడ

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో గులాబి జండా ఎగురవేస్తామని ప్రవీణ్ నాయక్ అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డి.ఎస్.రేడ్య నాయక్ చేసిన పనులు, జరుగుతున్న అభివృద్ధి చూసి ప్రజలు రెడ్యా నాయక్‌ను గెలిపిస్తారని ప్రవీణ్ వివరించారు. ఎప్పుడు ప్రజాల మధ్యలో ఉండే మహనీయుడు అని ప్రవీణ్ నాయక్ అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో నిత్యం ప్రజలే నా ఆస్తి అని, చిన్నదైన పెద్దదైన ప్రతి ఇంటి కార్యక్రమనికి పిలవగానే వెళ్లి ఆశీర్వదించే మనసున్న మారాజు రెడ్యా అన్నారు. ఎడోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు రెడ్యా నాయక్ ఏలాంటి వారో అందరికీ తెలుసు కాబట్టే 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. ఈ సారికుడా డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యా నాయక్ గెలవడం తథ్యం అని ప్రవీణ్ నాయక్ అన్నారు.

నేడు హాకా చైర్మెన్ మచ్చ శ్రీనివాస్‌కు సత్కారం



నవతెలంగాణ-మరిపెడ

మారు మూల ప్రాంతం, చిన్న కుటుంబ నుంచి వచ్చి.. అనతి కాలంలో అనేక కీర్తి ప్రతిష్ఠలు సాధించి రాష్ట్ర హాకా చైర్మెన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బురహాన్పురం సర్పంచ్ మచ్చ శ్రీనివాస్‌కు సత్కారం చేయనున్నట్లు మరిపెడ మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు తల్లాడ వెంకటరామ రావు అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్పురంకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త, ఆర్యవైశ్య కులానికి చెందిన మచ్చ శ్రీనివాస్‌ను హాకా చైర్మెన్ కావటం సంతోషంగా ఉందని, తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఉన్నత మైన పదవి లభించండం గర్వంగా ఉందన్నారు. ఇంతటి ఘన కీర్తిని పొందిన శ్రీనివాస్‌ను తమ సంఘం తరపున నేడు మరిపెడలోని ఒంటికొమ్ము లక్ష్మా రెడ్డి గార్డెన్స్‌లో సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, శంకర్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ బిందు, జిల్లాకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సత్కార కార్యక్రమానికి కులాలు, మతాలకు అతీతంగా అందరూ హాజరు కావల్సిందిగా కోరారు. ఈ?కార్యక్రమంలో మరిపెడ మండల ఆర్యవైశ్య వర్తక వ్యాపార ప్రముఖులు నిర్వాహకులు పాల్గొన్నారు.

వేసవిలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి : సీఐ



నవతెలంగాణ-పాలకుర్తి

వేసవిలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ప్రజలు జాగ్రత్తలు పాటించి విద్యార్థిని, విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్ ప్రజలకు సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా దొంగతనాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అప్రమత్తం అవసరమన్నారు. సెలవుల్లో ఇంటి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచవద్దని, ఆరుబయట నిద్రించే సమయంలో ఇంటికి తాళాలు వేసుకోవాలని సూచించారు. ఇంటి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం అందిస్తే పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామన్నారు. బయటికి వెళ్లే సమయంలో 87126 85219 నంబర్‌కు వాట్సప్ ద్వారా ఇంటి అడ్రస్, ఎన్ని రోజులు బయటకు వెళుతున్నారు అనే విషయాలు సంక్షిప్త సందేశం ద్వారా పోలీసులకు అందించాలని కోరారు. ఇప్పటికే ఇంటర్,డిగ్రీ పరీక్షలు పూర్తయ్యాయని, పదవ తరగతి పరీక్షలు కొనసాగుతున్నాయని, ఈ నేపథ్యంలో తమ పిల్లలపై తల్లిదండ్రులు పర్యవేక్షణ కొనసాగించాలని కోరారు. అదృశ్య ఘటనలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. రాత్రయితే అనుమానంగా సంచరించే వారిని పలుకరించాలని తెలిపారు. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి వెళ్లకూడదన్నారు. ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పాలన్నారు. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని వచ్చేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పక్కింటి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిదని సూచించారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉంటూ వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ప్రధాన పైపు లైన్ లీకేజ్‌తో వృథాగా పోతున్న నీరు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని కోట్యానాయక్ తండ పంచాయతీ ముత్తితండా గ్రామ శివారులో ప్రధాన మంచినీటి పైపు లైన్ పగిలి నీరు లీకేజ్ కావడంతో తండా వాసులకు నీరు సరిపడక అనేక ఇక్కట్లు పడుతున్నారు.ప్రభుత్వం ప్రతి ఇంటికి గోదావరి నీరు త్రాగునీటిని అందించాలనే సంకల్పంతో కోట్ల రూపాయల వ్యయంతో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలోని మారుమూల గ్రామాలు, తండాలకు మంచినీటి పైపు లైన్ నిర్మాణం చేపట్టింది.గతంలో త్రాగునీటి కోసం అల్లాడి ముత్తితండా కు సైతం మిషన్ భగీరథ పైపు లైన్ నిర్మాణం చేపట్టి గిరిజనులకు త్రాగునీటి ని అందిస్తున్నారు. ఈ క్రమంలో గత ఐదు రోజులు క్రితం నుండి తండాకు మంచినీటి ని సరఫరా చేసే ప్రధాన పైపు లైన్ పగిలి నీరు లీకేజ్ అవుతుండటంతో తండాకు పూర్తి స్థాయిలో నీరు సరిపడాక గిరిజన వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అసలే మండుతున్న ఎండలు, ఆపైన నీటి కొరత కారణంగా తండ వాసులు, పశువులు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.

మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే ప్రధాన పైపు లైన్ లీకేజ్ అయి నీరు వృథాగా పోతున్న అటు పంచాయతీ అధికారులు కానీ... ఇటు మిషన్ భగీరథ అధికారులు కానీ... పట్టించుకోకపోవడంలేదని తండా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పైపు లైన్ లీకేజ్‌కు మరమ్మత్తులు చేపట్టి వృథాగా పోతున్న నీటిని అరికట్టి వేసవిలో గిరిజన వాసులకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తండా వాసులు కోరుతున్నారు. ఈ విషయమై మిషన్ భగీరథ ఎఈ ఈ.వేణుగోపాల్ రెడ్డిని వివరణ కోరగా తక్షణమే ఈ రోజు మరమ్మత్తులు చేయిస్తామని తెలిపారు.

రెండవ రోజు వేడుకలు అదుర్స్... ఆకట్టుకున్న ఈవెంట్స్







నవతెలంగాణ-కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు నిర్వహిస్తున్న స్ప్రింగ్ స్ప్రీ 2023 వేడుకలలో భాగంగా రెండవ రోజు నిర్వహించిన ఈవెంట్లు విద్యార్థులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ కళాశాల నుండి హాజరైన విద్యార్థులు ఈవెంట్లో పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. వేడుకల్లో భాగంగా నిట్ ప్రాంగణంలోని అంబేద్కర్ లర్నింగ్ సెంటర్ నందు ఎలక్టరోల్ రిఫార్మ్స్ అనే అంశంపై సమావేశం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 1986 బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ నిట్ వరంగల్ పూర్వ విద్యార్థి, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ దేశంలో 33 మంది ఎంపీలు నేరచరిత గలవారే. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం 33 శాతం ఓటు హక్కు వినియో గించుకొని అభ్యర్థులున్నరు. ఎన్నికల్లో గెలుపొందిన వ్యక్తి పోలైన ఓట్లలో కనీసం 50శాతం ప్లస్‌వన్ ఓట్లుపొందాలి. అగ్ర అభ్యర్థికి 50శాతం ప్లస్ వన్ ఓటు రాకపో తే మొదటి అభ్యర్థుల మధ్య ఒక వారం తర్వాత రన్ ఆఫ్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ప్రధానమంత్రి సీఎంలు, మంత్రులు వంటి అధికారులతో బాధ్యత వహి స్తారు, కాబట్టి వారు పార్లమెంటుకు అసెంబ్లీలకు ఎన్నికల సమయంలో ప్రచారం చేయుటకు అనుమతించకూడదను కార్యనిర్వాహక పదవులు నిర్వహించాల అనేది వారు నిర్ణయించుకోవాలన్నారు. పోలింగ్ శాతాన్ని పెంచడానికి, ఓటింగ్ సులభతరం చేయడానికి మొబైల్ ఫోన్, కంప్యూ టర్ మొదలైన వాటిని ఉపయోగించి ఓటు వేయడానికి వీలుగా పద్ధతులను రూపొందించాలన్నారు. మీడియా ఛానల్లు, సోషల్ మీడియా ఛానల్లో ఒపీనియన్ పోల్స్, ఫ్రీ పోల్ సర్వీసులను ప్రచురించడం ప్రసారం చేయడం నిషేధించాలన్నారు.అల ప్రచారం చేయడం వలన ఓటరు మనసును ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని సూచించారు. ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని నిష్పక్షపాతంగా, నిస్పాక్షికంగా చేయడానికి ప్రధానమంత్రి ప్రతిపక్ష నాయకుడు భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ అర్హులైన అభ్యర్థుల నుండి ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేయాలి. పదవీ విరమణ తర్వాత లాభదాయకమైన కార్యాలయంలో ఉద్యోగం చేయడం కోసం వారు శాశ్వతంగా ని షేధించబడాలి అని తెలిపారు. పోటీలో ఉన్న అభ్య ర్థుల కంటే నోటాకు ఎక్కువ ఓ ట్లు వస్తే వేరే అభ్యర్థులతో మళ్ళీ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఓట్ల శాతం ప్రకారమే సీట్లు, సెక్షన్ 80 జిజిసి, 80 జిజిబి కింద రాజకీయ పార్టీలకు విరాళాలు 100 శాతం పన్ను మినహాయింపులు ఎలక్ట్రోరల్ బాండ్లు రాజకీయ పార్టీల ఆర్థిక అసమానతలకు దారితీస్తున్నాయి. బదులుగా విరాళాలు ఎన్నికల సంస్కరణల అమలు కోసం ఎన్నికల సంఘానికి వెళ్ళాలన్నారు. ఒక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీఈఓ అదే రాష్ట్ర క్రీడలకు చెందిన ఐఏఎస్ అధికారిని నియమిస్తారను. తటస్థ నిస్పాక్షి కథను నిర్ధారించడానికి సీఈఓ ఇతర కేడర్ నుండి నియమించబడాలన్నారు.

ఒక ప్రజా ప్రతినిధి ఎంపీ లేదా ఎమ్మెల్యే తన పదవీకాలం పూర్తి అయ్యే లోపు పదవికి రాజీనామా చేస్తే, ఎన్నికల్లో తదుపరి అత్యధిక ఓట్లు సాధించిన అభ్యర్థిని మిగిలిన కాలానికి ప్రజా ప్రతినిధిగా ప్రకటించాలి. ఈ నియమావళిని అనుసరిస్తే భారత రాజ్యాంగం ప్రకారం తాము ప్రమాణ స్వీకారం చేసే నియమావళిని పాటించిన వారిగా గుర్తింపబడతారన్నారు. ఈవీఎంలు వద్దనీ పాడ్ యంత్రాలు ముద్దన్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో 37 మంది పార్లమెంటు అభ్యర్థులు నేర చరిత్ర కలిగిన వారని తెలిపారు. తెలంగాణలో జరిగిన మునుగోడు బై ఎలక్షన్లలో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు 646 కోట్లు ఖర్చు చేశారని ఆయన అభిప్రాయ వ్యక్తం చేశారు. ఎలక్షన్ కమిషనర్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం 33శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకోలేదని ఆయన అభిప్రాయ పడ్డారు. ఆస్ట్రేలియా దేశంలో ఓటు హక్కును విని యోగించుకోకుంటే సదరు ఓటరుకు ఇన్కమ్ టాక్స్ రూపంలో ఉన్నత శ్రేణిలో పన్ను వసూలు చేస్తారని తెలిపారు. నిట్ పూర్వ విద్యార్థి, బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ ఆఫీసర్ మాధవరెడ్డి మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెట్ డైరెక్టర్ ఎన్వి రమణరావు, స్టూడెంట్ వెల్ఫేర్ టీం పులి రవికుమార్, నిట్ పూర్వ విద్యార్థి మాధవరెడ్డి,అల్యూమిని అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఈవెంట్లు..

కార్యక్రమాన్ని ప్రముఖ ఇసుక కళాకారుడు సుధాకాంత్ రంగస్థల కళలో అతను అనేక ప్రదేశాలలోని కోటలు, భారతదేశ పటం, తెలంగాణ మ్యాప్ వంటి ఇసుకతో అనేక కళలను ప్రదర్శించాడు. మన సంప్రదాయాలు, మన భారతదేశం, రైతులు, డెజర్ట్‌లు కళల ప్రదర్శించారు.తోలు బొమ్మలు తోలు బొమ్మలు కళను రాజస్థాన్‌కు చెందిన జితు జాగా ప్రదర్శించారు. తోలుబొమ్మలతో నత్య ప్రదర్శన చేయడం విద్యార్థులు ఎంతగానో ఆకట్టుకుంది.

ఆకట్టుకున్న బైక్ విన్యాసాలు..

హైదరాబాద్‌కు చెందిన బిపిఎస్ బాయ్స్ 14 మంది యువకులు నిర్వహించిన బైక్ విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ద్విచక్ర వాహనాలపై వివిధ రకాల విన్యాసాలు చేస్తూ యువతలో ఉత్తేజాన్ని నింపారు. బైక్ విన్యాసాలు వీక్షించడానికి విద్యార్థులు పోటీ పడ్డారు.

నత్య ప్రదర్శనలు..

హనుమకొండ సద్గురు శివానంద నత్య మాల ఇన్స్టిట్యూట్ నాట్య గురువు బి సుదీర్ రావు ఆధ్వర్యంలో 13 మంది నత్య కళాకారులు దాదాపు గంటపాటు చేసిన కూచిపూడి నత్య ప్రదర్శన ఆకర్షణగా నిలిచింది.

ఉత్తేజాన్ని నింపిన ప్రో షో..

సాయంత్రం ఐడల్స్ బ్యాండ్, పత్సవ్ బ్యాండ్ ప్రదర్శనలు జరిగాయి. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. రాత్రి 8గంటల నుండి స్టేడియంలో డిజె వాన్ మూన్, కోస్తేటా, అసీమ్ శర్మలు ప్రోషోలు ప్రదర్శించారు. మిడ్‌నైట్ మెహఫిల్‌తో విద్యార్థులు పాటలకు నృత్యాలు చేయడంతో పండుగ వాతావరణం నెలకొంది.

మోడీకి తెలంగాణలో తిరిగే హక్కులేదు



నవతెలంగాణ-మట్టెవాడ

విభజన హామీలను అమలు చేయని పీఎం మోడీకి తెలంగాణలో తిరిగే నైతిక హక్కు లేదు సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. మోడీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ సిపిఐ పార్టీ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హెడ్ పోస్టాఫీసు వద్ద శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విభజన హామీలను అమలు పరచకుండా మరోపక్క సింగరేణి ప్రైవేటీకరణ చేస్తున్న నరేంద్ర మోడీ తెలంగాణలో తిరిగే నైతిక హక్కులేదని తెలంగాణ విభజన హామీలైన బయ్యారం ఉక్కు పరిశ్రమ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా గిరిజన విశ్వవిద్యాలయం లాంటి విభజన హామీలు అమలు చేయని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణకు గుండెకాయ అయినటువంటి సింగరేణిలోని సత్తుపల్లి ఇల్లందులోని కోయగూడెం మందమర్రి లోని రెండు గనులను మొత్తంగా నాలుగు బొగ్గు గనులను ప్రైవేటీకరణ కోసం టెండర్లు పిలవడం సిగ్గుచేటు అని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వ విధానాల వలన దేశంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలవల్ల దేశ సమైక్యత సమగ్రతకు ప్రమాదం వాటిల్లుతుందని ఫాసిస్టు నిరంకుశ తరహా పాలన బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తుందని రాజ్యాంగానికి దేశ సమైక్య సమగ్రతకు లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేయడం కోసం ప్రభుత్వ రంగ సంస్థలను విధ్వంసం చేస్తూ ప్రైవేటీకరణ చేస్తూ లాభాల్లో నడిచే బ్యాంకులో, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఉక్కు,బొగ్గు,రైల్వే,విమానయానం, ఆయిల్ కంపెనీలు, నౌకాశ్రయం ,ఆఖరికి రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటీకనచేస్తున్న ఈ మోడీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. తక్షణమే సింగరేణి గనుల ప్రైవేటుకనును ఆపాలని లేనియెడల ప్రజా ఆగ్రహణకు గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్,సంగీ ఎలేంధర్, గుండె బద్రి, ప్రజా నాట్య మండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కెతరాజు ఉప్పలయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్ , జిల్లా సమితి సభ్యులు జన్ను రవి, పరికిరాల రమేష్, యాకాంబరచారి, విజయలక్ష్మి, పద్మ యాకూబ్ ,దేవరాజు, రాజేందర్, ఉమ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన మంత్రులు, ప్రభుత్వ చీఫ్ విప్, మేయర్



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

హనుమకొండ బస్టాండ్ సమీపంలోని కళ్యాణ లక్ష్మి షాపింగ్ మాల్ నూతన బ్రాంచ్ ని నేడు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి శాఖ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు , రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలను అతితక్కువ ధరకే వినియోగదారులకు అందించాలన్నారు. షాపు యజమానులను వారు అభినందించి, బెస్ట్ ఆఫ్ లక్ చెప్పా రు. షాపింగ్ మాల్ యజమానులు ఈ సందర్భంగా మంత్రు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వరంగ ల్ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



బడుగు బలహీన వర్గాలకు అందని ద్రాక్షగా సంక్షేమ పథకాలు

టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-శాయంపేట

9 ఏళ్ల తెలంగాణ ప్రభుత్వ పరిపాలనలో బడుగు బలహీన వర్గాలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు అందని ద్రాక్షగానే మిగిలిపోయాయని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. మండలంలోని గొల్లపల్లి, సూర్యనాయక్ తండ, గంగిరేనిగూడెం, వసంతాపూర్, కొప్పుల గ్రామాలలో శనివారం హాత్ సే హాత్ జోడోయాత్ర కార్యక్రమంలో సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాలను ఎగురవేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. అనంతరం రోడ్ షో లో ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ హయాంలో గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వేలిశాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే బెల్టు షాపులను బందు చేస్తామని, గ్యాస్ సిలిండర్ కేవలం 500 కి అందజేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో ఇప్పటివరకు ఒక ఎకరానికి చుక్క నీరు అందిన పాపాన పోలేదని మండిపడ్డారు. ఈ యాత్రలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు మారపల్లి రవీందర్, విజేందర్ చిందం రవి, దుబాసి కష్ణమూర్తి, నిమ్మల రమేష్, మారపల్లి కట్టయ్య, రాజు, పోతు కష్ణమూర్తి, మిట్టపల్లి సతీష్, సుమన్, రమేష్, దామోదర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్రులపై జరిగిన దాడిని ఖండించాలి



నవతెలంగాణ-మట్టెవాడ

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఇసాయిపేట గంగపుత్రులపై ముదిరాజుల దాడిని ప్రజలు, ప్రజా స్వామికవాదులు, మేధావులు ప్రతి ఒక్కరూ ఖండించాలని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి,వరంగల్ జిల్లా అధ్యక్షులు పాక ఓంప్రకాష్, ప్రధాన కార్యదర్శి పాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసాయిపేట గ్రామంలోని తమ సొంత హక్కు కలిగిన చెరువులో 17 మంది గంగపుత్రులు చేపలు పట్టేందుకు వెళ్లగా ముదిరాజులు మారణాయుధాలతో దాడి చేసి గాయపరిచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు పండ్ల వ్యాపారం చేసే వత్తి కలిగిన ముదిరాజులు సాంప్రదాయ మత్స్య పారిశ్రామిక వత్తి కలిగిన బెస్త వారిపై దాడి చేయడం హెయమైన చర్య అన్నారు.

అట్టి ముదిరాజుల పై సంబందిత ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు లేని పక్షంలో తెలంగాణ లోని గంగపుత్రులంతా రాష్ట్రవ్యాప్తంగా వత్తి దోపిడీ చేసే ముదిరాజులపై తగిన చర్యలకోసం తాము ఉద్యమిస్తామని హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయాలని ముదిరాజ్ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో డైరీ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ గోపు సుధాకర్ నాయకులు కొదిరిపాక వేదప్రకాష్ అనుమాస శ్రీనివాస్, పొక్కుల సదానందం , డోలి గోపాల్ రావు, కొదిరిపాక రఘు ,మారేపెల్లి క్రాంతికుమార్, మాకుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.